వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఆగస్టు 27, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

దీక్షలు మీరే చేయొచ్చుగా!

హరీశ్, కేటీఆర్‌కు పదవులు పోగానే విద్యార్థులు గుర్తుకొస్తున్నారా?

అభ్యర్థులూ.. వారి కుట్రలో పడొద్దు.. 90 రోజుల్లో 30 వేల కొలువులు ఇచ్చాం

35 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ.. 10%-%15 రోజుల్లో వర్సిటీలకు వీసీలు

రాజీవ్ సివిల్స్ అభయహస్తం కింద సివిల్స్.. అభ్యర్థులకు సాయంలో సీఎం రేవంత్

హైదరాబాద్, ఆగస్టు 26 : గత పదేళ్లలో ఉద్యోగాలు ఇవ్వనివారు.. తాము ఉద్యోగ నియామకాలకు పరీక్షలు నిర్వహిస్తుంటే వాయిదా వేయాలంటూ ధర్నాలు చేయిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉద్దేశపూర్వకంగా విద్యార్థులను రెచ్చగొట్టి లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు. గతంలో రెచ్చగొట్టి, పిల్లల ప్రాణాలు బలి తీసుకొని పదవులు పొందారని, ఇప్పుడు పదవులు పోగానే మళ్లీ విద్యార్థులు, వారి ప్రాణాలు గుర్తుకొస్తున్నాయని మండిపడ్డారు. "మళ్లీ ఆమరణ దీక్షలకు

ఎల్ఆర్ఎస్‌పై నాడు ఫ్రీ .. నేడు ఫీజులా?: హరీశ్‌రావు

ముఖ్యమంత్రి రేవంత్‌కు హరీశ్‌రావు బహిరంగ లేఖ

ప్రభుత్వ మెడలు వంచి ఉచితం చేయించే బాధ్యత బీఆర్ఎస్‌ది

ప్రజలు ఒక్కరూపాయి కూడా కట్టొద్దు: మాజీ మంత్రి హరీశ్

హైదరాబాద్, ఆగస్టు 26 : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం లే అవుట్ క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్)ను ఉచితంగా అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రుణమాఫీ కాక, రైతుబంధు రాక రైతన్నలు ఆవేదన చెందుతుంటే.. విషజ్వరాలతో సామాన్యులు అల్లాడుతుంటే.. ప్రభుత్వం మాత్రం ఎల్ఆర్ఎస్ ఫీజులు వసూలు చేయాలని కలెక్టర్ నుంచి పంచాయతీ సెక్రటరీ వరకు ఉన్న యంత్రాంగంపై ఒత్తిడి చేయటం అన్యాయమని అన్నారు. ఎల్ఆర్ఎస్‌ను ఉచితం చేయాలని కోరుతూ ఆయన సీఎం రేవంత్‌కు బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖలో.. పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు రోజుకు మూడు, నాలుగు సార్లు ఫోన్ చేసి ప్రజలను వేధిస్తున్నారని, ఫీజులు చెల్లించకుంటే లే అవుట్లు రద్దు చేస్తామంటూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. డిమాండ్ నోటీసులు ఇస్తూ, టార్గెట్లు పెట్టి రూ.15 వేల కోట్లు వసూళ్లు చేయాలని ఆదేశాలివ్వటం అంటే ప్రజల రక్తమాంసాలను పీల్చడమేనని

(మిగతా 2వ పేజీలో)

పట్టా భూముల్లోని ఇండ్లను కూల్చేస్తారా?.. హైకోర్టు

హైదరాబాద్, ఆగస్టు 26 : వరంగల్‌లోని దేశాయిపేట్ ఎంహెచ్‌నగర్ వాసులకు గతంలో కలెక్టర్ ఇచ్చిన పట్టా భూముల్లో పేదలు నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేసేందుకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నోటీసులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ 75 మంది హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ నోటీసులపై జస్టిస్ టీ వినోద్‌కుమార్ ఆశ్చర్యాన్ని వ్యక్తంచేశారు. పట్టా భూము ల్లో నిర్మించుకున్న ఇండ్లను ఎలా కూల్చేస్తారని ప్రశ్నిస్తూ.. సంబంధిత ప్రభుత్వ శాఖ ల మధ్య సమన్వయం లేకపోవడాన్ని ఆక్షేపించారు. ప్రభుత్వం ఒకటే అయినా అధికారులు ఒకేతీరుగా పనిచేయడం లేద ని, ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీపీఎల్ పథకం కింద పేదలకు ఇచ్చిన పట్టాలను చట్టప్రకారం రద్దు చేయకుండా ఆ స్థలాలను స్వాధీనం చేసుకోరాదని, అప్పటివరకు ఆ ఇండ్లను ఖాళీ చేయించరాదని జీడబ్ల్యూఎంసీ కమిషనర్, డిప్యూ టీ కమిషనర్‌కు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశా రు. ఈ వ్యాజ్యంలో కలెక్టర్‌ను ప్రతివాదిగా చేర్చాలని హైకోర్టు

(మిగతా 2వ పేజీలో)

యూపిఐ తరహాలో యూఎల్ఐ సేవలు

డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ జర్నీలో యూఎల్ఐ కీలక భూమిక

ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడి

యూపీఐ సేవల ద్వారా డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో కొత్తతరహా సేవలకు నాంది పలకనుంది. రుణాలు తీసుకోవడాన్ని సులభతరం చేయడం కోసం యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్‌ను జాతీయస్థాయిలో త్వరలో లాంచ్ చేయనుంది. గతేడాదే 'ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్' పేరిట పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన ఆర్‌బీఐ.. అవి సత్ఫలితాలు ఇవ్వడంతో త్వరలో దేశవ్యాప్తంగా సేవలు అందించేందుకు సిద్ధమైంది.

బెంగళూరు,ఆగస్ట్26 : డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో యూపీఐ ఏవిధమైన పాత్ర పోషిస్తోందో.. రుణ వితరణలో యూఎల్ఐ కూడా అదే పాత్ర పోషించబోతోంది. దేశ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ జర్నీలో యూఎల్ఐ కీలక భూమిక నిర్వహించబోతోందని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్

మిగతా 2 లో

నీట్ యూజీ తొలి రౌండ్ కౌన్సెలింగ్ ఫలితాలు విడుదల

రెండవ రౌండ్ కౌన్సెలింగ్ కోసం అభ్యర్థులకు పలు సూచనలు

.. వివరాలు 2లో

దమ్ముంటే పాతబస్తీ ఆక్రమణలు కూల్చేయండి

సిఎం రేవంత్‌కు మహేశ్వరరెడ్డి సవాల్

ప్రజా సమస్యలు పక్కదారి పట్టించే చర్యని విమర్శలు

హైదరాబాద్, ఆగస్ట్ 26 : సీఎం రేవంత్ రెడ్డికి దూకుడు ఎక్కువ అని బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి అభిప్రాయ పడ్డారు. ఆ దూకుడుతనమే ఇబ్బందిగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. దాంతోపాటు పాతబస్తీలో చెరువులు కబ్జాకు గురయ్యాయని మహేశ్వరరెడ్డి గుర్తుచేశారు. ఆ కబ్జాలు తొలగించే దమ్ము సీఎం రేవంత్ రెడ్డికి ఉందా అని నిలదీశారు. చెరువు కబ్జా చేసి ఓవైసీ కాలేజీ నిర్మించారని గుర్తుచేశారు. ఆ కాలేజీని కూలుస్తారా అని అడిగారు. మజ్లిస్ పార్టీతో కాంగ్రెస్ సఖ్యంగా ఉంటోంది. ఈ క్రమంలో ఓవైసీ కాలేజీని కూలగొడతారా అని మహేశ్వర రెడ్డి ఛాలెంజ్ చేశారు. హైడ్రాకు అంత హైప్ తీసుకొచ్చేందుకు కారణం ఇతర అంశాలు పక్కదారి పట్టించేందుకేనని

మిగతా 2 లో

నేడు సుప్రీంకోర్టులో ఢిల్లీ మద్యం కేసు విచారణ

కవితకు బెయిల్ వస్తుందన్న నమ్మకం

ఢిల్లీకి వెళ్లిన కేటీఆర్ బృందం

ఎమ్మెల్యేను వెంటేసుకుని పయనం

హైదరాబాద్,ఆగస్ట్ 26 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , హరీష్ రావుతోపాటు 20మంది ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు.లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ అయి జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ పై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఖచ్చితంగా బెయిల్ వస్తుందన్న

మిగతా 2 లో

కావాలంటే నాపై బుల్లెట్ల వర్షం కురిపించండి

బండ్లగూడ స్కూల్ కూల్చొద్దని వినతి

హైడ్రా చర్యలపై అక్బరుద్దీన్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, ఆగస్ట్ 26 : హైడ్రాపై మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బండ్లగూడలో గల ఫాతిమా ఓవైసీ కాలేజీని హైడ్రా కూల్చివేస్తుందనే వార్తలపై స్పందించారు. చెరువు కబ్జా చేసి ఓవైసీ బ్రదర్స్ స్కూల్ నిర్మించారని హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. ఆ క్రమంలో అక్బరుద్దీన్

మిగతా 2 లో

టైర్ ఉంటేనే వాగు దాటేది.. జనాలకు తప్పని ఇబ్బందులు

ఏటూరునాగారం, ఆగస్టు 26 : ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని ఎలిశెట్టిపల్లి వాసులు జంపన్నవాగు దాటాలంటే ట్రాక్టర్ టైర్ (ట్యూబ్‌లో గాలి నింపి)ను పట్టాల్సిందే. గత నెల మొదటి వారంలో వర్షాలు కురవడంతో ఎలిశెట్టిపల్లి వాసుల రాకపోకల కోసం బోటు ఏర్పాటుచేశారు. ఆ తర్వాత వాగు తగ్గడంతో అధికారులు అక్కడ నుంచి బోటును తరలించారు. అప్పడప్పుడు కురుస్తున్న వర్షాలకు నీరు చేరడంతో జంపన్నవాగు దాటి రావడానికి ఎలిశెట్టిపల్లి వాసులు ఇబ్బంది పడుతున్నారు. కొంతమంది తాడు కట్టిన ట్రాక్టర్ టైరును పట్టుకుంటే మరికొందరు దానిని లాగుతూ ఒడ్డుకు తీసుకొస్తున్నారు. అలాగే మరికొంత మంది ఈత కొట్టుకుంటూ వాగు దాటుతున్నారు. ఇలాంటి సాహసాలు ప్రమాదకరమని తెలిసినప్పటికీ అవసరాల రీత్యా తప్పడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు వెంటనే బోటు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం కల్పించాలని ఎలిశెట్టిపల్లి వాసులు కోరుతున్నారు.

ఘనంగా గుడి గుట్ట వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

(వార్త మిర్రర్ ప్రతినిధి)

కృష్ణాష్టమి సందర్భంగా శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం గుడి గుట్ట దగ్గర ఉట్లు కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఆయలూరి మురళి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ మల్లేపల్లి సునీత ప్రముఖ రెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నలబో సురేష్ యాదవ్ ముత్యాల అంజయ్య విజయకుమార్ పచ్చిపాల రాములు తోకల రాంరెడ్డి గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమం పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు

పట్టా భూముల్లోని ఇండ్లను కూల్చేస్తారా? ::: హైకోర్టు

హైదరాబాద్, ఆగస్టు 26 : వరంగల్‌లోని దేశాయిపేట్ ఎంహెచ్‌నగర్ వాసులకు గతంలో కలెక్టర్ ఇచ్చిన పట్టా భూముల్లో పేదలు నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేసేందుకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నోటీసులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ 75 మంది హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ నోటీసులపై జస్టిస్ టీ వినోద్‌కుమార్ ఆశ్చర్యాన్ని వ్యక్తంచేశారు. పట్టా భూము ల్లో నిర్మించుకున్న ఇండ్లను ఎలా కూల్చేస్తారని ప్రశ్నిస్తూ.. సంబంధిత ప్రభుత్వ శాఖ ల మధ్య సమన్వయం లేకపోవడాన్ని ఆక్షేపించారు. ప్రభుత్వం ఒకటే అయినా అధికారులు ఒకేతీరుగా పనిచేయడం లేదని, ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీపీఎల్ పథకం కింద పేదలకు ఇచ్చిన పట్టాలను చట్టప్రకారం రద్దు చేయకుండా ఆ స్థలాలను స్వాధీనం చేసుకోరాదని, అప్పటివరకు ఆ ఇండ్లను ఖాళీ చేయించరాదని జీడబ్ల్యూఎంసీ కమిషనర్, డిప్యూ టీ కమిషనర్‌కు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యాజ్యంలో కలెక్టర్‌ను ప్రతివాదిగా చేర్చాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించారు. కలెక్టర్‌తోపాటు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ముఖ్యకార్యదర్శి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్, డీసీ, ఇరిగేషన్ ఈఈ తదితరులకు నోటీసులు జారీచేసి.. 3 వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని స్పష్టం చేశారు.

గుడిసెల కూల్చివేతలు ఆపండి: జస్టిస్

కాగా, చిన్నవడ్డేపల్లి చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణాలు ఉన్నాయం టూ జూలై 25న జీడబ్ల్యూఎంసీ ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ వరంగల్ దేశాయిపేటలోని 13వ డివిజన్‌కు చెందిన మరో 127మంది హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ కే లక్ష్మణ్ విచారణ జరిపారు. పిటిషనర్లతోపాటు ఆ చెరువు శిఖం పరిధిలో గుడిసెలు నిర్మించిన వా రందరికీ చట్టప్రకారం నోటీసులు జారీచేసి, అందరి వాదన వినాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశించారు. 2007-2023 మధ్య రెవెన్యూ అధికారులు పేదలకు ఇచ్చిన ఈ పట్టాలపై విచారణ జరపాలని తహసీల్దార్‌కు ఉత్తర్వులు జారీచేశారు. అధికారులు చేపట్టే చర్యలు చట్టానికి లోబడి ఉండాల్సిందేనని తేల్చి చెప్పారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకునే వరకు పిటిషనర్లను ఆ ప్రాంతం నుంచి ఖాళీ చేయించరాదని, వారి గుడిసెలు కూల్చడం లాంటి చర్యలు చేపట్టవద్దని స్పష్టం చేశారు.

అందరూ పేదలే.. అన్నీ పట్టా జాగాలే

పిటిషనర్ల తరఫున న్యాయవాది రవీందర్ వాదిస్తూ, కేవలం 30నుంచి 60 గ జాల స్థలాల్లో పేదలు ఇండ్లను నిర్మించుకుని ఇంటి పన్నుతోపాటు విద్యుత్తు బిల్లులు చెల్లిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు అధికారులు వచ్చి ఆ ఇండ్లు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్నాయని, కూల్చేస్తామని నోటీసులు జారీ చేయడం దారుణమని పేర్కొన్నారు. ఆ ఇండ్లు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్నట్టు నిర్ధారణ చేయలేదని, సర్వేకూడా జరపలేదని చెప్పారు. ఇండ్ల న్నీ పట్టా భూముల్లోనే ఉన్నాయని, ఆ ఇండ్ల జోలికి వెళ్లకుండా ఉండేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

కార్పొరేషన్ వాదన ఇదీ..

జీడబ్ల్యూఎంసీ పరిధిలోని చెరువుల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని గతంలో ఇదే హైకోర్టు ఆదేశించిందని అదనపు అడ్వకేట్ జనరల్ గుర్తుచేశారు. దీంతో భద్రకాళి చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని 250 గుడెసెలను తొలగించామని, మరికొన్ని ఆక్రమణలను తొలగించాల్సి ఉన్నదని వివరించారు. చిన్న వడ్డేపల్లి చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న 329 గుడెసెలను తొలగింపునకు డివిజన్ బెంచ్ గడువు ఇచ్చిందని తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ మున్సిపల్ చట్టం-2019లోని 178, 180, 181 సెక్షన్ల కింద పిటిషనర్లకు జీడబ్ల్యూఎంసీ నోటీసులు ఇచ్చిందని, అయినప్పటికీ వారి గుడిసెల కూల్చివేతకు చర్యలు చేపట్టడం చెప్పారు.

కృష్ణా బేసిన్‌లో పెరుగుతున్న వరద

కృష్ణా, భీమా నది ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణా నదికి మళ్లీ వరద పెరుగుతోంది. కర్ణాటకలోని ఆల్మట్టి జలాశయానికి సోమవారం 1,32,324 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 1,30,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు సామర్థ్యం 129.72 టీఎంసీలకుగాను 127.1 టీఎంసీల నీరు ఉంది. నారాయణపూర్ జలాశయానికి 1,23,596 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో.. 1,30,000 క్యూసెక్కుల ఔట్ ఫ్లో నమోదైంది. జలాశయం సామర్థ్యం 37.64 టీఎంసీలు కాగా 36.9 టీఎంసీల నీరు ఉంది. గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు 1,20,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. జలాశయం నుంచి 1,21,978 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టు సామర్థ్యం 9.66 టీఎంసీలకు గాను 7.85 టీఎంసీల నీరు ఉంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 1,32,281 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా విద్యుత్ ఉత్పత్తి ద్వారా76,052 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు సామర్థ్యం 215 టీఎంసీలు కాగా నీటి నిల్వ 210.03 టీఎంసీలకు చేరింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 66,051 క్యూసెక్కుల నీరు చేరుతోంది. రిజర్వాయర్ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతం 311.4 టీఎంసీల నీరు ఉంది. సాగర్ నుంచి 49,338 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. ఇక, గోదావరి బేసిన్‌లో కాళేశ్వరం వద్ద గల మేడిగడ్డ బ్యారేజీలోకి 3.10 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో చేరుతుండగా.. 85 గేట్లను ఎత్తి అంతే నీటిని వదులుతున్నారు. నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 24వేల క్యూసెక్కుల వరద వస్తోంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిడ్ మానేరుకు నాలుగు మోటార్ల ద్వారా 12,600 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నారు.

31దాకా రాష్ట్రానికి యెల్లో అలర్ట్..

రాష్ట్రంలో మంగళ, బుధ వారాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 31 వరకు రాష్ట్రానికి యెల్లో అలర్ట్ జారీ చేసింది. 29, 30న భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. 29న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. 30న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

రూ. 8.5 కోట్ల విలువైన.. డ్రగ్స్ సీజ్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 26 : ఆమ్‌ఫెటమైన్ డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న ఓ ముఠాను హెచ్-న్యూ పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు ఇప్పటికే జైలులో ఉండగా.. ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి.. వారి నుంచి రూ.8.5 కోట్ల విలువ చేసే 8.5 కిలోల ఆమ్‌ఫెటమైన్ డ్రగ్స్‌ను సీజ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి వివరాలను వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలకు చెందిన డ్రగ్ పెడ్లర్ కుంచాల నాగరాజు.. అతని అనుచరులు ఆశగాని వినోద్ కుమార్ గౌడ్, కుంతి శ్రీశైలం హైదరాబాద్‌లో ఆమ్‌ఫెటమైన్ విక్రయానికి సిద్ధమైనట్లు హెచ్-న్యూ బృందాలకు ఉప్పందింది. దీంతో వారు బోయిన్‌పల్లి పోలీసులతో కలిసి.. బోయిన్‌పల్లి వద్ద కాపుకాచి, నిందితులను పట్టుకున్నారు. వారి నుంచి 8.5 కిలోల ఆమ్‌ఫెటమైన్ డ్రగ్స్‌ను సీజ్ చేశారు. తదుపరి దర్యాప్తులో.. గోసుకొండ అంజిరెడ్డి అనే వ్యక్తి వద్ద ముగ్గురు నిందితులు ఈ డ్రగ్స్‌ను తీసుకున్నట్లు చెప్పారు. అంజిరెడ్డి రెండు నెలల క్రితం టీజీ-న్యాబ్, సంగారెడ్డి పోలీసులు అరెస్టు చేయడంతో జైలులో ఉన్నాడు. కుంచాల నాగరాజు నగరంలోని బతుకుదెరువు కోసం షాపూర్‌నగర్‌కు వచ్చి, తాపీమేస్త్రీగా పనిచేసేవాడని సీపీ వివరించారు. ఈ క్రమంలో అంజిరెడ్డితో పరిచయం ఏర్పడిందని, ఆయన ద్వారా తాపీ కాంట్రాక్టులు వచ్చేవని చెప్పారు. ఆ తర్వాత గుమ్మడిదలకు మకాం మార్చిన నాగరాజు.. అంజిరెడ్డి తన ఫ్యాక్టరీల్లో తయారు చేసే అల్ప్రాజోలం అనే మత్తు పదార్థాన్ని కల్లు దుకాణాలకు సరఫరా చేసేవాడు. మత్తు పదార్థాల సరఫరాలో ఎక్కువ లాభం వస్తుండడంతో.. పూర్తిస్థాయిలో పెడ్లర్‌గా మారాడు. అంజిరెడ్డి ఈ ఏడాది జూన్‌లో మూడు ప్యాకెట్లలో ఉన్న ఆమ్‌ఫెటమైన్ డ్రగ్స్‌ను దాచిపెట్టాలని పేర్కొంటూ నాగరాజుకు ఇచ్చాడు. ఆ తర్వాత అంజిరెడ్డి అరెస్టయి.. జైలులో ఉన్నాడు. ఇటీవల ఆర్థిక ఇబ్బందులు ఎదురవ్వడంతో నాగరాజు ఆమ్‌ఫెటమైన్‌ను అమ్మడానికి ప్లాన్ చేశాడు. తన అనుచరులు వినోద్‌కుమార్, శ్రీశైలంతో కలిసి.. 8.5 కిలోల ఆమ్‌ఫెటమైన్‌ను విక్రయించేందుకు నగరానికి వచ్చి, పోలీసులకు చిక్కాడు. జైలులో ఉన్న అంజిరెడ్డిని పీటీ వారెంట్‌పై కస్టడీకి తీసుకుని, విచారిస్తే.. మరిన్ని వివరాలు తెలుస్తాయని సీపీ వెల్లడించారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం

::: గ్రేటర్‌లో తేలికపాటి జల్లులు

బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం ప్రభావంతో రాగల రెండురోజుల్లో గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఆవర్తనం ప్రభావంతో ఆదివారం ఉదయం నుంచి వాతావరణం మేఘావృతంగా మారింది. గచ్చిబౌలి, షేక్‌పేట, బోడుప్పల్, ఉప్పల్ తదితర ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు కురిశాయి. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠం 29.4, కనిష్ఠం 22.6 డిగ్రీలు, గాలిలో తేమ 71శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

రెప్పపాటులో.. పోయిన ప్రాణం

తండ్రి కూతుళ్లను ఢీకొట్టిన టెంపో.. కుమార్తె దుర్మరణం

ఖైరతాబాద్, ఆగస్టు 26 : వైద్య పరీక్షల కోసం కూతురుతో కలిసి తండ్రి బయలుదేరాడు.. ఇంతలో ఎక్కడి నుంచి వచ్చిందో ఓ వాహనం.. వేగంగా వీరు ప్రయాణిస్తున్న బైకును ఢీకొట్టింది.. రెప్పపాటులో జరిగిన ఈ ప్రమాదంలో తండ్రి ఎదుటే కుమార్తె విగతజీవిగా మారింది. ఈ హృదయవిదారకర ఘటన పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలోని బేగంపేట మెట్రో స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. ఎస్సై ప్రదీప్ తెలిపిన వివరాల ప్రకారం%ొ%బోడుప్పల్ చెంగిచర్లకు చెందిన మేధా శంకర్‌రావు మంగూరు పవర్ ప్లాట్ వద్ద స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్సైగా పనిచేస్తున్నాడు. ఆయనకు భార్య, కుమార్తె ప్రసన్న (25), కుమారుడు ప్రశాంత్ ఉన్నారు. సోమాజిగూడలోని ఓ ప్రైవేటు దవాఖానలో శంకర్ రావుకు వైద్యపరీక్షల కోసం వెళ్లాల్సి ఉండటంతో సోమవారం ఉదయం కుమార్తె ప్రసన్నతో కలిసి బైకుపై ఆస్పత్రికి బయలుదేరారు. బేగంపేట మెట్రో స్టేషన్ సమీపంలోకి రాగానే అతివేగంగా వచ్చిన టెంపో వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రి, కూతురు కిందపడిపోయారు. ప్రసన్న తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాన్ని గాంధీకి తరలించారు. శంకర్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్‌కు చెందిన టెంపో డ్రైవర్ సతీశ్‌ను అరెస్టు చేశారు.

బాధిత కుటుంబనీకి చేయూత

మంగపేట, ఆగస్టు 26, వార్త మిర్రర్,

ఆదివారం రోజున మంగపేట మండలం కొత్త మల్లూరు గ్రామంలో రెబ్బల రాములు అనే వ్యక్తి ఇల్లు విద్యుత్ షాట్ సర్క్యూట్ వల్ల కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న జంపన్న చారిటబుల్ ట్రస్ట్‌చైర్మన్, మరియు ములుగు బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు భూక్యా జంపన్న తాను అందుబాటులో లేకపోయినా తన జంపన్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు తెలియపరిచి, వారిని అక్కడికి పంపించి,బాధిత కుటుంబన్ని పరామర్శించి తన వంతు సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపెల్లి రాజు జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఏటూరునాగారం ఇంచార్జి సమక్షంలో అతని తో కలిసి పాషా, గణేష్, రామ్ మోహన్, తులసి అలాగే ఆ గ్రామ అధ్యక్షులు మునిగల్ సాంబులు. సోషల్ మీడియా ఇన్ఛార్జ్ మునిగేల్ నరేష్, యూత్ నాయకులు గుండారపు పూర్ణ, తాండ్ర సర్వీస్, పొన్నగంటి లక్ష్మణ్, బట్ట పురుషోత్తం, మాటూరు వెంకన్న, రాధాకృష్ణ, మహిళా మండల సభ్యులు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కీసర జోనల్ క్రికెట్ సెలక్షన్స్

కాప్రా,వార్త మిర్రర్,ఆగస్టు,26:స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో కీసర జోనల్ స్థాయి క్రికెట్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు ఎస్ జి ఎఫ్ కీసర జోనల్ కార్యదర్శి డి.ప్రభాకర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈనెల 28వ అండర్14,అండర్17 విభాగంలో బాలురులకు అహ్మద్ గూడ లోని శ్రీ స్వామి నారాయణ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఉదయం 9 గంటలకు ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సెలక్షన్స్ లో కీసర,కాప్రా మండలాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొనుటకు అర్హులని తెలిపారు.అండర్ 14 విభాగంలో 01-01-2011, అండర్ 17 విభాగంలో 01-01-2008 తర్వాత జన్మించి ఉండాలన్నారు.ఆసక్తి కలిగిన క్రీడాకారులు పాఠశాల ఒర్జినల్ బోనఫైడ్ పై ఫోటో అటస్టేషన్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తీసుకొని రావాలన్నారు. పాఠశాల నుంచి ప్రతి విభాగంలో నలుగురు క్రీడాకారులు మాత్రమే తమ సొంత కిట్ తో సెలక్షన్స్ కు హాజరు కావాలన్నారు.ఎంపికైన క్రీడాకారులను కీసర జోన్ తరపున మేడ్చల్ జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. వయసు అర్హత కలిగిన జూనియర్ కాలేజ్ విద్యార్థులు కూడా ఈ సెలక్షన్స్ లో పాల్గొనవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు కుషాయిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు,ఎస్ జి ఎఫ్ కీసర జోనల్ కార్యదర్శి డి.ప్రభాకర్ ను 99482 63609 నెంబర్లో సంప్రదించాలని అన్నారు.

శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్టాపనకు డిప్యూటీ మేయర్ కు ఆహ్వానం పలికిన నిర్వహకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 25.... ఎన్ జి ఆర్ ఐ,ఉప్పల్ శ్రీ అభయాంజనేయ స్వామి కళావరోహణ పురస్కరంగా, శివ పంచాయతన, శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్ఠాపన కుంభాభిషేక మహోత్సవానికి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి,టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి దంపతులను తార్నాక లోని వారి క్యాంప్ కార్యాలయంలో ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో అభయాంజనేయ స్వామి దేవాలయం ఎండోమెంట్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, వేణుగోపాల్ రెడ్డి, నాగయ్య అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కవంపల్లికి మంత్రి పదవి ఇవ్వాలి ... బోనాల నాగేష్ ఓయూ జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి

సికింద్రాబాద్, వార్త ఆగస్టు 26.... ప్రజల సమస్య తెలీసినవాడిగా,ఉన్నత విద్యావంతుడు ,స్నేహశీలి,పార్టీ విధేయుడు గా మరియు ప్రజలలో ఆదరణ ఉన్న వ్యక్తి కవ్వంపల్లి సత్యనారాయణ కి మంత్రి పదవి ఇవ్వాలని ఓయూ జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బోనాల నాగేష్ కోరారు.పార్టీ కష్ట కాలం లో కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు గా ఉండి పార్టీ ని ప్రజలో కి బలంగా తీసుకెళ్ళారు. వ్యక్తిగతంగా డాక్టర్ గా వారు వారి కుటుంబ సభ్యులు ఎంతో మంది పేద ప్రజలను ఆదుకున్నారు .ఇలాంటి వారికి ప్రజా ప్రభుత్వం లో మంత్రి హోదా ఇస్తే మరికొంత ప్రజలకి మేలు జరుగుతుంది అని తెలిపారు.

కృష్ణాష్టమి సందర్భంగా అనగాష్టమి వ్రతములు

మిర్యాలగూడ, ఆగస్టు 26:-(వార్త మిర్రర్) శ్రావణ మాస అష్టమి కృష్ణాష్టమి సందర్భంగా రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో సోమవారం శ్రీ అనగాష్టమి వ్రతములను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో నాగ సాయి, దత్తాత్రేయ విగ్రహాలకు అభిషేకంల అనంతరం భక్తులు సామూహికంగా వ్రతాలు చేశారు. పెద్ద ఎత్తున దంపతులు పూజలు చేశారు. ఆలయ అధ్యక్ష కార్యదర్శులు గుండ శ్రీనివాస్,గుడుగుంట నరేందర్, మట్టయ్య, సోమన్న. పందిరి సత్యనారాయణ, జగన్నాధరావు, జానకి రాముడు, రవి కిరన్,విక్రం, వెంకన్న, అంజిబాబు, అరుణ, భాగ్యలక్ష్మి, పద్మ, చంద్రకళ, కళ్యాణి, భవాని శారద పాల్గొన్నారు.

జర్నలిస్టులు నిజాలను నిర్భయం గా రాయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 26 వార్తమిర్రర్, భద్రాద్రి కొత్తగూడెం జి ల్లా పాల్వంచలో జెన్కో కేటాయించిన స్థలంలో శ్యామల గోపాలన్ ఫౌండేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి నే తృత్వంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ ను ఆయన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశి వరావు తో కలిసి సోమవారం ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ గత ప్రభు త్వానికి వ్యతిరేకంగా వార్తల రాసి న జర్నలిస్టులపై కేసులు పెట్టిన చరిత్ర ఉందని తమ ప్రభుత్వంలో విలేకరులు స్వేచ్ఛగా వార్తలు రాసుకునే వీలుందన్నారు. ఆ ట్యూబులు ఈ ట్యూబులు పేరిట తమ ప్రభుత్వంపై బురద చల్లేవా రు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తప్పులు ప్రభుత్వం చేసిన ప్రతిపక్షం చేసిన విలేకరు లు ధైర్యంగా వార్తలు రాసి ప్రజల కు అవగాహన కల్పించాలన్నారు. వైయస్ హయాంలో హైదరాబా దులో 72 ఎకరాల భూమిలో 1050 మంది విలేకరులకు ఇంటి పట్టాలు ఇచ్చిన గత ప్రభుత్వంలో కోర్టులో విలేకరులకు స్థలాలు ఇచ్చే విధంగా తీర్పు వచ్చినా ప్రభుత్వం ఆ పని చేయలేదన్నారు. తమ ప్రభుత్వంలో త్వరలోనే జవహర్ సొసైటీకి ఈ స్థలాలను భారీ బహిరంగ సభ నిర్వహించి వారి సమక్షంలో అందజేస్తామన్నారు. కొన్ని పింక్ పేపర్లు తమపై వ్యతిరేకంగా వార్తలు రాసిన పట్టించుకోమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వా నిదేనన్నారు. అర్హులైన జర్నలిస్టు లందరికీ అక్రిడేషన్లు ఇస్తామని హా మీ ఇచ్చారు. గత ప్రభుత్వం మా టలు చెప్పిందని తమ ప్రభుత్వం చేతల ద్వారా చేస్తుందన్నారు. రా ష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎటు వంటి ఆందోళన చెందాల్సిన అవ సరం లేదని సూచించారు. ఈ కా ర్యక్రమంలో పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల కొండలరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో కే టి పిఎస్ ట్రైనింగ్ సెంటర్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస బాబు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరా వు, ఏపీఆర్ఓ అస్గర్ హుస్సేన్ ,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ప్రెస్ క్లబ్ నిర్మాణదాత నల్ల సురేష్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి షేక్ సుభాని, గౌరవాధ్యక్షులు సం జీవ్ కుమార్, సలహాదారులు చంద్ర నరసింహారావు, కోశాధికారి రజాక్,

ఉపాధ్యక్షులు వెంకటనా రాయణ, ఏ అబ్బురామ్, ఆర్ కృష్ణమూర్తి, జైనుల్లాబద్దీన్, జగదీ ష్, వాజిద్, వై శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్, ఉదయ్ కుమార్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర కామేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, దేవి ప్రసన్న, నాగా సీతారాములు, సిపిఎం, సిపిఐ పట్టణ మండల కార్యదర్శిలు దొడ్డ రవికుమార్, సాయిబాబు, వీసంశెట్టి పూర్ణ, మాస్ లైన్ నాయకులు నిమ్మల రాంబాబు, ఐ ఎన్ టీ యు సి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఏ జలీల్, 15 35 జాతీయ అధ్యక్షులు ఎంఏ వజీర్, టిఆర్వికేఎస్ రాష్ట్ర కార్యదర్శి చారుగుండ్ల రమేష్, 327 రాష్ట్ర కార్యదర్శి ఎంఏ మజీద్, 1104 రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్, కోటే శ్వరరావు, సిఐటియు రాష్ట్ర నా యకులు అంకిరెడ్డి నరసిం హారా వు, పలువురు నాయకులు పాల్గొ న్నారు. నాయకులను పలువురు శాలువాలు పూలమాల తో సత్క రించారు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మెమెంటోలు అందజేశారు

నాసిమ్ చెరువు బఫర్ జోన్ లో స్మశాన వాటిక నిర్మాణం సబబేనా

హైకోర్టు స్టే,రెండు ప్రభుత్వ శాఖలు బఫర్ జోన్ అని ధ్రువీకరణ

సర్వే నెంబరు144 లో రెండు ఎకరాల స్థలంలో స్మశాన వాటిక నిర్మాణ పనులు ఎక్కడ

రూ.కోటి నిధులు ఏమయ్యాయి

రియల్టర్ల లబ్ధి కోసమే చెరువులో స్మశాన వాటిక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, వార్త మిర్రర్,ఆగస్టు 26:కీసర మండలం దమ్మాయిగూడలోని నాసిమ్ చెరువు సర్వేనెంబర్ 473/2 (బఫర్ జోన్) లో స్మశాన వాటిక నిర్మాణం సమం జసమేనా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.కేవలం పది గుంటలు కూడా లేని స్థలంలో అధి కారులను తప్పుదోవ పట్టించి,హైకోర్టు స్టే ఉన్నా బఫర్ జోన్ అని అధికారులు ధ్రువీకరించినా గ్రామస్తులు యుద్ధ ప్రాతిపదికన స్మశాన వాటిక పనులు చేపట్టడంలో ఆంతర్యం ఏమిటని నిలదీస్తున్నారు.ఒక వైపు కీసర రెవెన్యూ అధికారులు, మరో వైపు ఇరిగేషన్ అధికారులు చెరువు బఫర్ జోన్ లో స్మశాన వాటిక నిర్మాణం జరుగుతుందని,పనులు నిలిపివేయాలని (కూల్చివేయాలని) లిఖితపూర్వక ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ పట్టించు కోక పోవడంలో ఆంతర్యం బోధపడటం లేదు.దీనికి తోడు ఆగస్టు రెండవ తేదీన రాష్ట్ర హైకోర్టు స్మశాన వాటిక నిర్మాణ పనులు నిలిపివేయాలని స్టే ఇచ్చినప్పటికీ దమ్మాయిగూడ మున్సిపల్ అది, కారుల్లో స్పందన లేకుండా పోయింది.ఐదు దశాబ్దాలకు పైగా సోషల్ ఫారెస్ట్ లో ఉన్న స్మశాన వాటిక దమ్మాయిగూడ నాసిన్ చెరువు ప్రాంగణంలోకి ఎందుకు వచ్చిందో అందరికీ తెలిసిందే.ఎన్నో ప్రయత్నాల అనంతరం దమ్మాయిగూడ స్మశాన వాటికకు రెండు ఎకరాల స్థలం కోటి రూపాయలు నిధులు కేటాయిస్తూ స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి కేటాయించిన విషయం అందరికీ విధితమే.అంగరంగ వైభవంగా స్మశాన వాటిక పనులను ప్రారంభించి బోరు వేసి,మట్టితో చదును చేసినప్పటికీ కేవలం 10 గుంటలు కూడా లేని బఫర్ జోన్ లో స్మశానవాటిక నిర్మాణంలో ఆంతర్యమేమిటి అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. మున్సి పాలిటీ ఆధ్వర్యంలో స్మశాన వాటిక నిర్మాణానికి టెండర్ ప్రకటించి వర్క్ ఆర్డర్ ఇచ్చారు.కానీ ప్రైవేటు వ్యక్తులు పనులు చేస్తుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు.జర్నలిస్టు కాలనీ అనుకొని సర్వేనెంబర్ 473లో చెరువు ఉంది. జర్నలిస్టు కాలనీ,చెరువుకు మధ్య 30 అడుగుల రోడ్డు మాత్రమే ఉంది.దమ్మాయిగూడ ప్రాంతానికి చెందిన వారు ఎవరైనా మరణిస్తే సుమారు ఐదు దశాబ్దాలుగా అటవీ ప్రాంతానికి చెందిన స్థలంలో అంత్యక్రియలు నిర్వహించేవారు.రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవడంతో స్థానిక ప్రజా ప్రతినిధులు,రియల్టర్లు కుమ్మక్కై ఓ పథకం ప్రకారం సుమారు 9 సంవత్సరాల క్రితం అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసి దహన సంస్కారాలు చేయకుండా నిలిపి వేయించారు.అప్పటి నుంచి తాత్కాలికమంటూ దమ్మాయిగూడ చెరువు ప్రాంగణంలోని బఫర్ జోన్ స్థలంలో తాత్కాలికంగా దహన సంస్కారాలు నిర్వహిస్తూ వచ్చారు.చెరువు చుట్టు పక్కల సుమారు పదికి పైన కాలనీలు ఉన్నాయి.వేలాది కుటుంబాలు నివాసం ఉంటున్నారు.బతుకమ్మ వేడుకలు, వినాయక నిమజ్జోత్సవాలు ఈ చెరువు వద్దనే నిర్వహిస్తారు.ముఖ్యంగా చిన్న వర్షం పడిన చెరువులోకి నీరు వెళ్లేందుకు దారి ఇదే కావడం విశేషం.చెరువులో దహన సంస్కారాలు నిర్వహించ వద్దని గత 9 సంవత్సరాలుగా జర్నలిస్ట్ కాలనీ,శ్రీ వేదాద్రి నగర్,సైలెంట్ ఎన్ క్లేవ్,ఆర్ సి ఎన్ క్లేవ్, సఫారీఎన్ క్లేవ్,పిఎస్ రావునగర్ ఎక్స్ టెన్షన్, అయోధ్య నగర్ తదితర

కాలనీల ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యేలు,మంత్రులు,అధికారులకు ఫిర్యాదు చేస్తూ సాధ్యమైనంత త్వరగా తరలించాలని పలు ఆందోళన కార్యక్రమాలను నిర్వహించారు.ఆందోళనల ఫలితంగా మాజీమంత్రి,ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కాప్రా మండలానికి చెందిన సర్వే నెంబరు144లో రెండు ఎకరాల స్థలాన్ని 2022 సంవత్సరంలో స్మశాన వాటిక కోసం కేటాయించారు. 2023 జూన్ 14న స్మశానవాటిక నిర్మాణానికి మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. స్మశాన వాటిక నిర్మాణం కోసం హెచ్ఎండిఎ నుంచి కోటి రూపాయల నిధులను మంజూరు చేశారు.బోరు వేసి,మట్టిని పోసి చదును చేశారు.రియల్టర్లపై ఎత్తులతో ఆ రెండు ఎకరాల స్మశాన వాటిక స్థలానికి గ్రహణం పట్టింది.ఊరికి దూరమవుతుందని,ఊరికి ఎదురవుతుందని స్థానిక నాయకుల కుంటి సాకులతో రియాల్టర్లతో కుమ్మక్కై స్మశాన వాటిక అభివృద్ధిని నీరు గార్చారు.దమ్మాయిగూడ నాసిన్ చెరువు బఫర్ జోన్ లో తాత్కాలికంగా చేపడుతున్న దహన సంస్కారాలను శాశ్వతంగా ఇక్కడే నిర్వహించేలా 10 గుంటల స్థలంలో 30 లక్షల రూపాయల నిధులతో స్మశాన వాటిక నిర్మాణం కోసం పనులు చేపట్టారు.ఈ విషయమై నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా చెరువును పరిశీలించి బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు,కీసర మండల తహసిల్దార్ కు,దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధికారులకు నీటి పారుదల శాఖ అధికారులు అధికారికంగా రిపోర్టును అంద జేశారు.చెరువు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న కాలనీ వాసులు హైకోర్టు ఆశ్రయించి స్టేను తీసుకు వచ్చారు.హైకోర్టు స్టే అమలులో ఉండగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఏకమై వరుసగా ఐదు రోజులు ప్రభుత్వ సెలవు దినాలు రావడం వల్ల ఈనెల 13న నాసిన్ చెరువు బఫర్ జోన్ లో నిర్మాణ పనులు చేపట్టారు. నిర్మాణాల అడ్డుకోవడానికి తామంతా హైడ్రా,జిల్లా కలెక్టర్,కీసర ఆర్డీఓ,కీసర మండల తహసిల్దార్, నీటిపారుదల శాఖ,రాచకొండ పోలీస్ కమిషనర్, జవహర్ నగర్ పోలీసులను ఆశ్రయించాం.పూర్వీకుల సమాధులు ఉన్నాయని పేర్కొన్నారు.అక్కడ కేవలం మూడు,నాలుగు సమాధులు గౌడ కులానికి సంబంధించినవి మాత్రమే ఉన్నాయి.ఈత,ఖర్జూర వనం ఏర్పాటు చేశారు.జలయజ్ఞం,చెరువు పరిరక్షణ కోసం సుమారు పది కాలనీల వాసుల ఆందోళన, ఆవేదన స్థానికులకు కనిపించకపోవడం దురదృష్టకరం.144 సర్వే నెంబర్ లో స్మశాన వాటిక కోసం కేటాయించిన స్థలం,మంజూరైన కోటి రూపాయల నిధుల దుర్వినియోగం చేయడమే కాక హైకోర్టు స్టేను ధిక్కరిస్తూ చెరువు బఫర్ జోన్ లో స్మశాన వాటిక నిర్మాణాల పనులు చేపట్టడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా హైడ్రా స్పందించి బఫర్ జోన్లో ప్రైవేటు వ్యక్తులు నిర్మిస్తున్న నిర్మాణాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

రైతుభరోసా ఇచ్చి, ఋణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ

ఈ నెల 29న రుణమాఫీ కోసం కలెక్టరేట్ ముందు ధర్నా

మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, ఆగస్టు 26:-(వార్త మిర్రర్) అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని, రైతు భరోసా ఇవ్వాలని కోరుతూ ఈనెల 29న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 42 వేల కోట్ల రూపాయలతో రూ.2లక్షల లోపు రుణాలు తీసుకున్న రైతులందరికీ మాఫీ చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించారని, కానీ కేవలం 17 వేల కోట్లు మాత్రం మాఫీ చేశారని తెలిపారు. 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రైతులకు రుణమాఫీ కాని వారందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద రైతులకు పెట్టుబడి సహాయం అందించా లన్నారు సీజన్ ముగుస్తున్న ఇప్పటివరకు పెట్టుబడి సహాయం అందించకపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు భరోసా అమలుకు క్షేత్రస్థాయిలో అభిప్రాయా లను కూడా సేకరించారని తాత్సారం చేయకుండా తక్షణమే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ నెల 29న కలెక్టరేట్ ముందు జరిగే

ధర్నాకు జిల్లాలోని రుణమాఫీ కానీ రైతులందరూ పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పని చేయాలని కోరారు. అయకట్టులోని చెరువులు ఎండిపోయి ఉన్నాయని ఆయన అన్నారు. ప్రస్తుతం సాగర్ ప్రాజెక్టులో నిండుగా నీళ్ళున్నాయని, క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని సముద్రం పాలవుతు న్నాయ న్నారు. ఎడమ కాల్వ సాగుకు నీటి విడుదల చేయడంతో పాటు చెరువులు, కుంటలు నిం పాలని డిమాండ్ చేశారు కాల్వ చివరి భూములకు నీరందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలన్నారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి,్ నాయక్, పాపానాయక్, దయానంద్, ఎల్లయ్య,, రామారావు, చాంద్ పాషా, బాషా ఉన్నారు

లండన్ లో పల్లె నిశాంత్ రెడ్డి ని,పల్లె శశిధర్ రెడ్డి ని, కలిసి మన వాళ్ళ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

మంచి చదువులు చదివి ఉద్యోగాలు చేసి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి: కర్నే ప్రభాకర్

సంస్థాన్ వార్త మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 26 లండన్ పర్యటనలో ఉన్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన పల్లె నిశాంత్ రెడ్డి ని, పల్లె శశిదర్ రెడ్డి ని, గూడూరు సాయి చరణ్ రెడ్డి ని, వారి మిత్రులను, ప్రత్యేకంగా కలిసి, లండన్ లో ఉన్న మన వాళ్ళ అందరి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు, ఆరోగ్యాలపై, చదువుపై చేస్తున్న ఉద్యోగాలపై ఆరా తీశారు, మంచి చదువులు చదువుకోవాలని మంచి ఉద్యోగం సంపాదించి మన ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. లండన్ లో కలవడానికి వచ్చిన కర్నే ప్రభాకర్ ని పల్లె నిశాంత్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు మమ్మల్ని మీరు

కలవడం చాలా సంతోషంగా ఉందని తెలియపరిచారు పల్లె నిశాంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పల్లె శశిధర్ రెడ్డి, గూడూరు సాయి చరణ్ రెడ్డి, కూసుకుంట్ల వినీత్ రెడ్డి, సంపత్ రెడ్డి, ప్రదీప్, కళ్యాణ్ పాల్గొన్నారు.

విద్యార్థుల చదువులో తల్లిదండ్రుల పాత్ర కీలకం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 26
విద్యార్థులు చదువులో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర కీలకమని గ్రీన్వుడ్ హై స్కూల్ కరస్పాండెంట్ మిట్టపెల్లి మహేష్ రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్ లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మారుతున్న పరి స్థితుల దృష్ట్యా విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కీలకమని అన్నారు. రోజులో కొంత సమయాన్ని తమ పిల్లలకు కేటాయించాలని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే తల్లిదండ్రులు తమ వంతు పాత్ర పోషించాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పిల్లలపట్ల అనుకూల వైఖరి ప్రదర్శిస్తూ సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంచాలని, ప్రతి దినం ఒక గంట పిల్లలతో మాట్లాడుతూ వారు చేసే పనులను గమనిస్తూ వారి అభిరుచికి అనుగుణంగా తల్లిదండ్రులు పిల్లలను సన్నద్ధం చేయాలని, దాని కనుగుణంగా కృషి చేయాలని తల్లి దండ్రులను కోరారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, పిల్లలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ములుగు జిల్లాకు రేపు

ములుగు, ఆగస్టు 26, వార్త మిర్రర్,
విచ్చేస్తున్నందున జిల్లా ఎస్పీ వాట్ పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపడుతున్నారు. బందోబస్త్ లో జిల్లాలో గల సివిల్ అర్మడ్ రిజర్వుడ్,స్పెషల్ పార్టీ, బాంబు స్క్వాడ్, సి ఆర్ పి ఎఫ్ పోలీస్ మొతంగా సుమారుగా 800 మంది పోలీసులతో బందోబస్త్ చేపడుతున్నారు.

మహా భాగవతం కథలను విన్న దృశ్యాలను తిలకించిన జీవితానికి సరిపడా విలువలెన్నో బోధపడతాయి

-జాతీయ చేతువృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఐటిపాముల విజయ్ కుమార్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 26
శ్రీకృష్ణ జయంతి సందర్భంగా హయత్ నగర్ లోని శ్రీకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఐటి పాముల విజయకుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని అన్నారు ఐటిపాముల విజయ్ కుమార్ కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఇదని కూడా వివరించింది.. దుష్టశిక్షణ.. శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేశారు కృష్ణభగవానుడు. మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన. మహా భాగవతం కథలను విన్నా... దృశ్యాలను తిలకించినా జీవితానికి సరిపడా విలువలెన్నో బోధపడతాయి. అన్నారు ఆ కావ్యం ఇప్పటి పరిస్థితులకు ఒక మార్గదర్శకంగా ఉండటం కృష్ణుడి మహోన్నత వ్యక్తిత్వానికి, ఆయన లీలలకు అద్దం పడుతోంది. ద్వాపరయుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు. వివిధ రూపాల్లో, సంప్రదాయాలతో భక్తిప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంప్రదాయాలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెస్తాయి. అన్నారు జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఐటీ పాముల విజయ్ కుమార్

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వెడుకలు.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగష్టు 26.
శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని కోరుట్ల వాసవి సీనియర్ సిటిజన్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శ్రీ సాయి ఇండస్ట్రీస్ లో గోవు పూజ, మరియు గో సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షులు నీలి శ్రీనివాస్, కార్యదర్శి కొత్త విద్యాసాగర్, కోశాధికారి శక్కరి వెంకటేశ్వర్, సభ్యులు పడిగల శ్రీనివాస్, మానుక శ్రీనివాస్, నీలి మధుసూదన్, తాటికొండ అశోక్, కొత్త గణేష్, సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయానికి అనుబంధంగా సంస్కృతి సేవా సమితి వెల్ఫేర్ సొసైటీ.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగష్టు 26.
కోరుట్ల పట్టణంలోని అతి ప్రాచీన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయంలో గత 6 సంవత్సరాలుగా ప్రతి కార్యక్రమం సంస్కృతి సేవా సమితి సభ్యుల సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుంది. సోమవారం రోజున సంస్కృతి సేవా సమితి వెల్ఫేర్ సొసైటీ ని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయానికి అనుబంధంగా ఉంటే బాగుంటుందని ఈరోజు శ్రీ వేణుగోపాల స్వామి ఆశీస్సులతో సాంస్కృతి సేవా సమితి వెల్ఫేర్ సొసైటీని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయానికి అనుబంధం గా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సేనాపతి ఆచార్య ప్రవీణ్ కుమార్ మరియు స%శీ%స్కృతి సేవా సమితి అధ్యక్షులు విశ్వ సాయి తేజ, జీకురి నరేందర్, శ్రీపతి రోహిత్, చాడ శివ వర్ధన్, సేనాపతి కృష్ణచంద్ర, కోటగిరి నాగసాయి, సుమంత్, శ్రీపతి హర్షిత్, కొక్కొండ మణిరాజ్ పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన భాషోపాధ్యాయులను ఘనంగా సన్మానించిన వి.యం.ఆర్ ఫౌండేషన్ వంగ మహేందర్ రెడ్డి

వి.యం.ఆర్. ఫౌండేషన్ సేవలు మరువలేనివని.

ఆర్.యు.పి.పి.టి జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 26 ఉమ్మడి కరీనగర్ జిల్లా పరిధిలో ఈ మధ్యనే పదోన్నతి పొందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు, వివిధ సంఘాల జిల్లా బాధ్యులకు, తెలుగు హిందీ ఉర్దూ వ్యాయామ ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.ఎం లకు, అన్ని కేటగిరీల లో పదోన్నతి పొందిన ఉపాధ్యాయిని పాధ్యాయులకు కరీనగర్ జిల్లా కేంద్రంలో గల జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో భాగంగా స్కూల్ అసిస్టెంట్ హిందీ గా పదోన్నతి పొందిన ఆర్.యు.పి.పి.టి జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్, చంద సత్యనారాయణ, మడ్డి బాపు, చంద్రశేఖర్, వినోద్, సయీద్ పాషా, ఫక్రొద్దీన్, సైదుద్దీన్, ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.ఎం.గా పదోన్నతి పొందిన జిల్లా గిరిజన ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నూనావత్ రాజు, హెచ్ం.ఎం.గా పదోన్నతి పొందిన ఎల్.ఎఫ్.ఎల్. హెచ్.ఎం అసోసియేషన్ జిల్లా బాధ్యులు కోగుల రవి బాబులను ప్రత్యేకంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. వి.యం.ఆర్. ఫౌండేషన్ పక్షాన ఫౌండర్ వంగ మహేందర్ రెడ్డి, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ అధ్యక్షులు యం.డి. అబ్దుల్లా లు ఘనంగా శాలువాలతో సత్కరించి మెమెంటో లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కృషి, గురువులకు సన్మాంచే అవకాశం లభించడం హర్షనీయమని అన్నారు. ఆర్.యు.పి.పి.టి జగిత్యాల జిల్లా శాఖ, రాష్ట్ర శాఖల పక్షాన వి.యం.ఆర్. ఫౌండేషన్ ఫౌండర్ వంగ మహేందర్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ వి.యం.ఆర్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు, టై బెల్ట్స్, పెన్నులు అందజేస్తూ, విద్యారంగానికి చేస్తున్న సేవలు మరువలేనివని, అభినందనీయని అన్నారు. ఈ కార్యక్రమంలో 500 మంది పదోన్నతి పొందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

పండగలు సంస్కృతిని సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తాయి

యాదవ భవనం పూర్తి నిర్మాణానికి కృషి

విప్ ఐలయ్య, ఎమ్మెల్యే బిఎల్ ఆర్

మిర్యాలగూడ , ఆగస్టు 26:-(వార్త మిర్రర్) మిర్యాలగూడలోని యాదవ సంఘంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, దూదిమెట్ల బాలరాజులు మాట్లాడుతూ పండుగలు సాంప్రదాయాన్ని సంస్కృతిని ప్రతిబింబిస్తాయని శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు తెలియ జేయాల్సి న బాధ్యత నేటి తరం మీద ఉన్నదని, ఉట్లు కొట్టే కార్యక్రమంలో కుండ చీకటికి ప్రతీక అయితే అందులో వేసే నెయ్యి, వెన్న, పాలు, పెరుగు వెలుగుకు (జ్ఞానానికి) ప్రతీక అని దిగంతాల చీకటి నుండి యుగాంతల వెలుగులోకి తీసుకురావడమే శ్రీకృష్ణ జన్మాష్టమిలో ఉట్లు కొట్టే సాంప్రదాయమని, బంక మట్టిలో చర్మ రోగాలు నయం చేసే లక్షణాలు ఉంటాయని అందుకే బంకమట్టిలో ఉట్లు కొట్టి శాస్త్రము సాంప్రదాయం రెండు కలిసి ఉంటాయనేది తెలియజేయడమే శ్రీకృష్ణాష్టమి ప్రత్యేకతని అన్నారు. మిర్యాలగూడ యాదవ సంఘ భవన పూర్తి నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు.కార్యక్రమంలో యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య, స్వర్ణాల వెంకన్న, పిన్నిబోయిన శ్రీనివాస్ యాదవ్ గంగుల బిక్షం, అరవ అశోక్, మహేష్, జొన్నలగడ్డ సాయి, దారం మల్లేష్, జంగా లక్ష్మణ్, చల్లా వెంకన్న, పొదిల వెంకన్న, గౌని రాజా రమేష్, లొడంగి గోవర్ధన్, తరాల పరమేష్, జానయ్య, మెండే వెంకట్, చల్లా రవి, పెద్దబోయిన వెంకన్న, లింగరాజు, నాగార్జున, వంశీ, గణేష్, వివేక్ యాదవ్, మంగ, లలిత, నళిని, కోటేశ్వరి, మల్లేష్ పాల్గొన్నారు.

భేషరతుగా రుణమాఫీ అమలు చేయాలి

-బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-బిజెపి శాసనసభ పక్ష ఉప నేత

-అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

మందమర్రి ఆగస్ట్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు భేషరతుగా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అమలు చేయాలని బిజెపి శాసనసభ పక్ష ఉప నేత, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం మంచిర్యాల పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమంలో భాగంగా, త్వరలో నిర్వహించబోయే బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమంపై జిల్లా స్థాయి, మండల స్థాయి నాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు సభ్యత్వ నమోదుపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, త్వరలో జాతీయస్థాయిలో ప్రారంభమయ్యే బిజెపి సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త, ప్రతి గ్రామంలో, వార్డులలో ఇంటింటికి తీసుకువెళ్లి, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ సభ్యత్వం పొందడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, భారీ ఎత్తున పార్టీ ఇచ్చిన లక్ష్యం మేరకు సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయకుండా, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక అనేక షరతులు పెట్టి, అర్హులైన రైతులకు రుణమాఫీ కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముల్కల్ల మల్లారెడ్డి, కొయ్యాల ఎమాజీ, మున్న రాజా సిసోడియా, ఎనగందుల కృష్ణమూర్తి, రజనీష్ జైన్, దుర్గం అశోక్, అమరాజుల శ్రీదేవి, బుస నరసింహులు, ముదాం మల్లేష్, అక్కల రమేష్, పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టైగర్స్ కుంగ్ -ఫు కరాటే శిక్షణ,

విద్యార్థిని విద్యార్థులకు యువతి యువకులకు ఆత్మరక్షణ

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 25
నేటి సమాజంలో విద్యార్థిని విద్యార్థులు, యువతి, యువకులు కుంగుపు, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ఎంతో అవసరం అన్నారు. చీఫ్ ఇన్స్ట్రక్టర్ కోచ్ మునుకుంట్ల శివ గౌడ్ గత 18 సంవత్సరాలుగా హయత్ నగర్ పలు ప్రాంతాల్లో పాఠశాలల్లో విద్యార్థి విద్యార్థినీలకు యువతి యువకులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా శివ గౌడ్ మాట్లాడుతూ కరాటే శిక్షణ చురుకుదనం , బలం మరియు వేగాన్ని అభివృద్ధి చేస్తుంది వేగవంతమైన, సమర్థవంతమైన పద్ధతులను అనుమతిస్తుంది అదే సమయంలో కండరాల స్థాయి మరియు ఓర్పును కూడా మెరుగు పరుస్తుంది రెండు చేతులు కాళ్లు మరియు ఎడమ కుడి వైపుల సమానంగా పనిచేయడం ఇది మానసిక మరియు శారీరక సమన్వయంతో పాటు వైశ్యతను అభివృద్ధి చేస్తుంది అన్నారు. కరాటే తో నైపుణ్యాన్ని అభ్యసించడం మెరుగుపరచడం విజయం సాధించడం స్వీయ ఇమేజ్ ని మెరుగుపరుస్తుంది అన్నారు, కరాటే నేర్చుకోవడం వల్ల అన్ని రంగాలలో విజయం సాధించగలరని విశ్వాసాన్ని ఇస్తుంది అన్నారు, సమాజంలో చిన్నారులకు మరియు అమ్మాయిలకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరం పడుతుంది అని అన్నారు,శరీర, ధృడత్వం, మంచి మేధస్సు గుండె ధైర్యం మనపైన ఎవరైనా దాడి చేసినప్పుడు తమకు తాము రక్షించుకోవచ్చును,మంచి ఆరోగ్యం, క్రమశిక్షణ ,ఆత్మ రక్షణ వినాదంతో మా యొక్క శిక్షణ తరగతులలో ప్రతి ఒక్క విద్యార్థినీ, విద్యార్థులకు పంచెస్, కీక్స్ బ్లాక్స్ మరియు స్పరింగ్,సెల్ఫ్ డిఫెన్స్ కర్ర సాము నాంచాక్ ,డబుల్ నాన్ చాక్ కత్తి సాము జిమ్నాస్టిక్ వంటి వివిధ రకాల విద్యలు నేర్పిస్తున్నామని అన్నారు మునుకుంట్ల శివ గౌడ్ మా అకాడమీ, రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ మా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి "రాష్ట్రస్థాయి "జాతీయస్థాయి ఎందరో మంది విద్యార్థులు గోల్డ్ సిల్వర్ "బ్రాన్స్ మెడలు సాధించడం జరిగిందని తెలిపారు. గత నాలుగు సంవత్సరాల నుండి హయత్ నగర్ లో కుంగ్ -ఫు శిక్షణ తరగతులు,భాగ్యలత, శాంతినగర్ లో రోడ్ నెంబర్ 1/4 ప్రతి ఆది వారం, మంగళవారం మరియు శుక్రవారం ఉదయం 5 గంటల 30 నిమిషాల నుంచి 7 గంటల వరకు సాయంత్రం సోమవారం,బుధవారం మరియు శుక్రవారం 5గంటల నుంచి 7గంటల వరకు, మరియు హయత్ నగర్ బొమ్మల గుడి దగ్గర బచపాన్ స్కూల్ గ్రౌండ్ ఉదయం మంగళవారం, గురువారం మరియు శనివారం, సామానగర్ సిద్ధి వినాయక కాలనీ కామినేటి హాల్లో ప్రతిరోజు ఉదయం,మరియు ఇంజాపూర్ రోడ్ లో కట్ట మైసమ్మ టెంపుల్ ఎదురుగా తిరుమల హౌసింగ్ కాలనీ ప్రతిరోజు సాయంత్రం వివిధ ప్రాంతాల్లో క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మంచి ఆరోగ్యం క్రమశిక్షణ ఆత్మ రక్షణ కొరకై యువతి యువకులు విద్యార్థిని విద్యార్థులు..చీఫ్ ఇన్స్ట్రక్టర్ కోచ్ మునుకుంట్ల శివ గౌడ్ ను సంప్రదించాలని తెలిపారు సెల్ 9948630690

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ రేపు ములుగు జిల్లాలోని రామప్ప మరియు లక్నవరం పర్యటన సందర్భముగా గవర్నర్ గారికి తగు ఏర్పాట్లను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క

రేపు ములుగు జిల్లాకు గవర్నర్ రాక

ములుగు, ఆగస్టు 26, వార్త మిర్రర్, అంతర్జాతీయ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించనున్న గవర్నర్ పర్యాటకులను విశిష్టంగా ఆకర్షించే లక్నవరం సరస్సును సందర్శించడానికి విచ్చేయుచున్న గవర్నర్ కి ఏర్పాట్లను పరిశీలించి, పర్యవేక్షించిన మంత్రి సీతక్క తేది: 26.08.2024 సోమవారం అనగా ఈరోజున ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండల లక్నవరం సరస్సును తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క సందర్శించి అనగా 27.08.2024 మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ లక్నవరం సరస్సును సందర్శించడానికి రానుండగా వారి వసతుల యొక్క ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ , జిల్లా అధికార యంత్రాంగం మరియు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి ఇస్సార్ ఖాన్, ఎండి. అహ్మద్ పాషా, పులుగుజ్జు వెంకన్న, పెండెం శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి

-కార్పొరేట్ సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్

మందమర్రి ఆగస్ట్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించినప్పుడే సింగరేణి అన్ని రంగాలు ముందుకు వెళుతుందని కార్పొరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ తెలిపారు. కార్పొరేట్ సేఫ్టీ జిఎం గా బాధ్యతలు స్వీకరించి, సోమవారం మొదటిసారి ఏరియాకు విచ్చేసిన ఆయనను ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్, ఏరియా ఉన్నతాధికారులు ఘనంగా శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలుపుతూ, మొక్కను బహూకరించారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, కార్పొరేట్ సేఫ్టీ జిఎం గా చింతల శ్రీనివాస్ అనుభవంతో, సింగరేణిని ప్రమాదరహిత సింగరేణిగా మార్చడంలో ముందుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘు కుమార్, రామగుండం రీజియన్ సేఫ్టీ జిఎం కేహెచ్ఎన్ గుప్తా, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఈ అండ్ ఎం ఏరియా ఇంజనీర్ వై వెంకటరమణ, ఐఈడీ డీజీఎం రాజన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా అధికారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

మందమర్రి ఆగస్ట్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలంలోని చిర్రకుంట గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిర్రకుంట గ్రామస్తులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్, గ్రామ మాజీ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య ల ఆధ్వర్యంలో 24 గంటలు భజన కార్యక్రమం నిర్వహించి, తమ భక్తిప్రపత్తులు చాటుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, సోమవారం ప్రారంభమైన భజన కార్యక్రమం మరుసటి రోజు మంగళవారం వరకు నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భజన బృందం కళాకారులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి ఆత్మహత్య

మందమర్రి ఆగస్ట్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని రాజీవ్ నగర్ కు చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి సొన్నాయిల చిన్నయ్య(70) తన ఇంట్లో ఉరివేసుకొని, ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, చిన్నయ్య గత కొన్ని సంవత్సరాలుగా మద్యానికి బానిస కావడంతో పాటు అతని ఇద్దరు కుమారులు ఎలాంటి పనులు లేక, చిన్నయ్య కుటుంబం ఆర్థికంగా కష్టాలలో ఉండడంతో, ఆదివారం మద్యం మత్తులో చిన్నయ్య తన భార్యతో గొడవపడి, అనంతరం తన పడకగదిలో చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించారు. గమనించిన చిన్నయ్య భార్య, అతని కుటుంబ సభ్యులు అతనిని కిందికి దించి, స్థానికుల సహాయంతో 108 అంబులెన్స్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే చిన్నయ్య చనిపోయినట్లు నిర్ధారించారు. చిన్నయ్య పెద్ద కుమారుడు సొన్నాయిల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలి

-కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి డూర్కే మోహన్

మందమర్రి ఆగస్ట్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి డూర్కే మోహన్ డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించగా, ఈ సమావేశానికి కెవిపిఎస్ జిల్లా డూర్కే మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సంక్షేమ వసతి గృహాలపై మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలు దాటిన, హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరకులంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వసతి గృహాలు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచకపోవడంతో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు రుచికరమైనటువంటి భోజనం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్లో విద్యార్థులకు ప్యాకెట్ మనీ నెలకి వెయ్యి రూపాయలు చెల్లించాలన్నారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలంబిస్తున్న సందర్భంగా వసతి గృహాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించి, మరుగుదొడ్లు, మూత్రశాలలు ఎప్పటికప్పుడు శుభ్రపరిచి, పకడ్బందీగా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల హాస్టల్ లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, సీజనల్ వ్యాధుల నుండి విద్యార్థులను కాపాడాలని కోరారు. లేని పక్షంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీ లను ఏర్పాటు చేయాలి

-ప్రముఖ న్యాయవాది టీబిఎస్ఎస్ అధ్యక్షులు మోతే రాజలింగు

మందమర్రి ఆగస్ట్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్రంలో డ్రగ్ కల్చర్ విస్తృతంగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మోతె సూచించారు. సోమవారం జిల్లాలోని రామకృష్ణాపూర్ సంఘం పట్టణ కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చాప కింద నీరు లాగా విస్తరిస్తున్న డ్రగ్స్ కల్చర్ తో యువత ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో మత్తు పదార్థాల వాడకం పెరిగిపోయిన దృష్ట్యా ప్రభుత్వం డీ అడిక్షన్ సెంటర్లను బలోపేతం చేయాలన్నారు. డ్రగ్స్ కల్చర్ తో యువశక్తి నిర్వీర్యమవుతుందని, వారి జీవితాలను డ్రగ్స్ కల్చర్ బుగ్గిపాలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి నుంచి బయటపడేందుకు దోహదపడే డీ అడిక్షన్ కేంద్రాలు కేవలం ఆల్కహాల్ ను మాన్పించే కేంద్రాలుగానే పనిచేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిన డ్రగ్స్, గంజాయి మాఫియాను అరికట్టడానికి పాలకులు, ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. వీటితోపాటు నార్కో టిక్స్, డ్రగ్ కంట్రోల్, పోలీస్ నిఘా విభాగం సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్లు తీవ్రం చేసి డ్రగ్స్ వ్యాప్తి ని నిరోధించి, డ్రగ్స్ మాఫియా నుండి యువతను, విద్యార్థులను కాపాడాలని కోరారు. పాఠశాల, కళాశాలలో, ఎక్కువగా పేదవారు నివసించే బస్తీలలో, వాటి చుట్టుపక్కల ఉండే విద్యా సంస్థల సమీపంలో నిఘా పెంచి, విద్యాసంస్థలలో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్ర మంలో సంఘం ఉపాధ్యక్షుడు,న్యాయవాది ముల్కల కనకయ్య, సభ్యుడు ముత్తంగి రాజేష్ లు పాల్గొన్నారు.

దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు 20 దుప్పట్లు పంపిణీ

ఘనంగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య జన్మదినం

లయన్స్ క్లబ్ సేవలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ

దేవరకొండ ఆగస్టు 26 వార్త మిర్రర్ :లయన్స్ సభ్యుల ప్రతి జన్మదినాలు పేదల పాలిటవరాలుగా మారాలని దేవరకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ అన్నారు. దేవరకొండ లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య 67వ జన్మదిన పురస్కరించుకొని సోమవారం దేవరకొండ లోని బస్టాండ్ వద్ద పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ జన్మదినాలు నాలుగు గోడల మధ్యన కాకుండా నలుగురిలో జరుపుకొని పేదవారికి సహాయం అందించడం అభినందనీయమని తెలిపారు. లయన్స్ సమాజానికి సేవలు అందిస్తూనే ప్రజల ఆదరణ పొందుతుందని పేద ప్రజల అనుగుణంగా విద్య వైద్య ఆరోగ్య కార్యక్రమాలతో పాటు అవగాహన సదస్సులు నిర్వహిస్తుందని తెలిపారు. బిక్షమయ్య జన్మదినం సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి పూల మొక్కను అందించి స్వీట్లు తినిపించారు. సమాజం ఒక దేవాలయం అని సమాజంలోని ప్రజలు దేవుళ్ళని లయన్స్ క్లబ్ విశ్వసిస్తుందని పేర్కొన్నారు. నేడు లయన్స్ క్లబ్ లో పని చేయడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నారని వారందరికీ స్వాగతం పలుకుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.డబ్బుతో లయన్స్ క్లబ్ లో పనిచేసే ప్రతి ఒక్కరూ దానకర్ణులని దానం కన్నా మిన్న మరొకటి లేదని సమాజానికి మనం ఎంత ఇస్తే తిరిగి మనకు మరింత అందిస్తుందని అది గుర్తెరిగి సంపాదనలో రెండు శాతం సమాజానికి తెలియ చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సముద్రాల ప్రభాకర్, చిలుకూరి నిరంజన్ , దాచేపల్లి రాధాకృష్ణ, కొండూరు ఆంజనేయులు, గాజుల ఉషారాణి, డాక్టర్ పి జె సామ్సన్, గుద్దేటి జంగయ్య, చేరుపల్లి జయలక్ష్మి యల్లయ్య, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

కలియుగంలో కల్మషాల్ని హరించి పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం శ్రీకృష్ణ జన్మదినం

సామాజికవేత్త డా, ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 26

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతి వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని అన్నారు డా, ర్యాకల శ్రీనివాస్. కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఇదని కూడా వివరించింది.. దుష్టశిక్షణ.. శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేశారు కృష్ణభగ వాను డు. మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన. మహా భాగవతం కథలను విన్నా... దృశ్యాలను తిలకించినా జీవితానికి సరిపడా విలువలెన్నో బోధ పడతాయి. అన్నారు ఆ కావ్యం ఇప్పటి పరిస్థితులకు ఒక మార్గదర్శకంగా ఉండటం కృష్ణుడి మహోన్నత వ్యక్తిత్వానికి, ఆయన లీలలకు అద్దం పడుతోంది. ద్వాపరయుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు. వివిధ రూపాల్లో, సంప్రదాయాలతో భక్తిప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంప్రదాయాలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెస్తాయి. అన్నారు సామాజికవేత్త డా, ర్యాకల శ్రీనివాస్

ఔదార్యం చాటిన పోలీస్ గస్తీ వాహన సిబ్బంది

మందమర్రి ఆగస్ట్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలో పోలీస్ గస్తీ వాహన సిబ్బంది రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి తమ ఔదార్యం చాటుకున్నారు. సోమవారం పట్టణంలోని కమ్యూనిటి హాల్ సమీపంలో కారు, ద్విచక్ర వాహనానికి జరిగిన ప్రమాదంలో గాయపడిన యువ కుడిని, అటువైపుగా వెళ్తున్న పోలీస్ గస్తీ వాహనంలోని ఏఎస్ఐ భగ వత్, హెడ్ కానిస్టేబుల్ ఉత్తం, హెూంగార్డ్ దాసరి శ్రావణ్ కుమార్ లు ప్రథమ చికిత్స అందించి, ఆసుపత్రికి తరలించారు. అనంతరం యువకుని సంబంధీకులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా పోలీస్ గస్తీ వాహన సిబ్బందిని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పలువురు అభినందించారు.

పర్యావరణాన్ని మనం కాపాడితే ప్రకృతి మనను కాపాడుతుంది

మిర్యాలగూడ , ఆగస్టు 26:-(వార్త మిర్రర్) పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్ యువత ఆధ్వర్యంలో వేసవిలో సేకరించిన లక్ష విత్తనాలు దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామశివారు యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్ పరిసర ప్రాంతాలలో సుమారు ఒకే రోజు 60వేల, నేరేడు, సుబాబుల్, మామిడి, పొగడ విత్తనాలను ఆదివారం చల్లడం జరిగింది. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పరిరక్షించాలని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనం కాపాడుతుందని యువత పేర్కొన్నారు, చెట్లను నరికి వేయడం వల్ల ఉష్ణోగ్రత , వర్షపాతాలు తగ్గుతాయన్నారు.కార్యక్రమంలో ప్రకృతి ప్రేమికులు, ప్రకృతి సేవా అవార్డు గ్రహీత అవిరేండ్ల సందీప్ కుమార్, అంబేద్కర్ యువజన పట్టణ అధ్యక్షులు. దైద శ్రీనివాస్, ఉబ్బపల్లి పవన్, కందిగంటి రాజా, ఎస్కే రోహిద్, కందిగంటి ప్రశాంత్, దైద పవన్ పాల్గొన్నారు.

రామోజీ ఫిలిం సిటీ వారు నిర్వహించిన వరల్డ్ ఫోటోగ్రఫీ డే సెల్ఫీ మెమోరీస్ ఫన్ కాంటెస్ట్ కాంపిటేషన్ లో

-అవార్డు అందుకున్న మాధగోని వెంకటేశం గౌడ్ (తేజ)

-అభినందించిన తెలంగాణ ఫోటో అండ్ వీడియో సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవరెడ్డి

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 26

రామోజీ ఫిల్మ్ సిటీ వారు నిర్వహించిన వరల్డ్ ఫోటోగ్రఫీ డే 19 నుండి 25 వరకు-2024 సెల్ఫీ మెమోరీస్ ఫన్ కాంటెస్ట్ కాంపిటేషన్ నిర్వహించారు. ఫోటోలను ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ పోస్ట్ చేయగా ఐదు ఫోటోలను సెలెక్షన్ చేయడం జరిగింది అందులో మాదగోని వెంకటేశం గౌడ్ తీసినటువంటి చిత్రాలకు రామోజీ ఫిల్మ్ సిటీ లో అందాలను అందమైన ఫ్యామిలీ సెల్ఫోన్లో చిత్రీకరిస్తున్నటువంటి ఫోటోకి అవార్డు అందుకున్నారు మాధగోని వెంకటేశం అవార్డు అందజేసిన, రామోజీ ఫిల్మ్ సిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఫోటో అండ్ వీడియో సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవరెడ్డి అవార్డు గెలుపొందిన మాధగోని వెంకటేశం గౌడ్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

కల్వకుర్తి ఆగస్టు 26వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పెరుమాళ్ళ కృష్ణ బైక్ పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. గాయాలు అయిన విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ గారు వెంటనే ఫోన్ ద్వారా పెరుమాళ్ళ కృష్ణతో మాట్లాడి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అండగా ఉంటామని చెప్పి,తక్షణం ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 10,000 (పదివేల రూపాయలను) ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం, బిఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్ ,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రామకృష్ణ ,శేఖర్ గౌడ్, బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు నాగరాజు, గణేష్ ,పాండు ,రాజు పాల్గొన్నారు.

పోన్నారంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

మందమర్రి ఆగస్ట్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి మండలంలోని పాన్నారం గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఆనయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం గ్రామ ముఖ్య కూడలిలో ఉట్టి కొట్టే కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉట్టి కొట్టేందుకు,యువకులు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.మొదటి బహుమతి పెంచాల హర్షిత్ ,రెండో బహుమతి సింగం శివ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మి, శ్రీనివాస్,మాజి ఉప సర్పంచ్ పెంచాల మధు,గ్రామస్థులు పెంచల రాజు,గడ్డం శ్రీనివాస్, బర్ల కృష్ణ, పెంచాల రాజలింగం, సతీష్, సురిమిళ్ళ శ్రీనివాస్,దొండ సంపత్,దుర్గం మధు,ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య లు పాల్గొన్నారు.

ఘనంగా డిండి అంగన్వాడి కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు

డిండి ఆగష్టు 26 వార్త మిర్రర్ :

కృష్ణాష్టమి సందర్భంగా అంగన్వాడి డిండి సెంటర్ వన్ ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు, అంగన్వాడి టీచర్ బలముల చంద్రకళ గారు మాట్లాడుతూ అంగన్వాడి స్కూల్ పిల్లలతో అనేక కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుంది, అదేవిధంగా ఈసారి కూడా కృష్ణాష్టమి వేడుకలు చేయడం జరిగింది పిల్లలతో పండుగ ఈ విధంగా జరుపుకోవడం చాలా సంతోషం ఇలాంటి వేడుకలు మరెన్నో చేస్తామని తెలియజేస్తూ అంగన్వాడి స్కూల్ లకు రాష్ట్ర ప్రభుత్వము నిధులు కేటాయించాలి అదేవిధంగా అంగన్వాడి స్కూల్లో టీచర్లకు వర్కర్లకు జీతము పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వము చొరవ తీసుకోవాలని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వర్కర్ నాగమణి, రజిత, పుష్పలత, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రియదర్శి కాలనీలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వెడుకలు

వార్త మిర్రర్, మల్కాజ్ గిరి :శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని హయత్ నగర్ ప్రియదర్శిని కాలనీలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలను రాధాకృష్ణుల వేషాదరణతో అలంకరించి తమ ముచ్చట తీర్చుకున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హయత్ నగర్ నివాసి బిల్డర్ వంగూరి శంకర్ యాదవ్ కుమారుడు వంగూరి చిక్కు కృష్ణుని అవతారంలో చూపరులను ఆకట్టుకున్నాడు. శంకర్ మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకలు ప్రతి ఏటా తమ కాలనీలో ఘనంగా నిర్వహించుకుంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

దేవరకొండ ఆగస్టు 26 వార్త మిర్రర్ ::::::

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు సోమవారం నాడు మదర్ థెరిస్సా 114వజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. అధ్యక్షులు ఎన్ వి టి, జయలక్ష్మి, డాన్స్ మాస్టర్ జగన్ మదర్ థెరీసా పటానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని, ఎవరైనా ఇతరులని పలకరించేటప్పుడు చిరునవ్వుతో పలకరించాలని, ఎక్కడో యుగోస్లేవియాలో పుట్టి కలకత్తాలోని మురికివాడలోని అభాగ్యుల జీవితాలలో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి మదర్ థెరిస్సా అని, తోటి వారికి సాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి కష్టాలలో ఉన్నవారు ఎవరు అని తెలుసుకొని వారికి సహాయం చేసి అమ్మగా మారింది. మంచితనం మానవత్వం దయాగుణం సహాయతత్వం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ,ఈ సందర్భంగా వారు అంటూ భారతీయుల చేత అమ్మా అని పిలిపించుకున్న గొప్ప వ్యక్తి మదర్ థెరిస్సా ని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, వైజాగ్ కాలనీ బంగారి, రాము, శ్రీధర్, మోహన్, రాధా, లక్ష్మి ,ప్రతిభ, కళాకారులు క్రీడాకారులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కరం కోసం డిప్యూటి మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి కి వినతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 26..... తార్నాక డివిజన్‌లోని వినోభానగర్ కాలనీవాసులు ఆదివారం వారి సమస్యలపై డిప్యూటీ మేయర్ కు వారి క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ మేరకు స్పందించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీ టీ యు సి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులతో మరియు కాలనీ వాసులతో కలిసి వినోభానగర్ బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా వినోభా నగర్ స్మశానవాటికను తనిఖీ చేయడం జరిగింది. స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడానికి స్థలం, స్నానాలు నిర్వహించడానికి బోర్ కనెక్షన్, టాయిలెట్స్, రోడ్డు, స్ట్రీట్ లైట్లు, వృద్ధులు కూర్చోవడానికి బెంచిలు తదితర కనీస సదుపాయాలను కేటాయించాలని కాలనీవాసులు డిప్యూటీ మేయర్ ను కోరారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ స్పందిస్తూ వినోభా నగర్ స్మశాన వాటికను మల్లాపూర్ లోని వైకుంఠ దామంలాగా సుందరీకరణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా కావాల్సిన సదుపాయాలపై ఎస్టిమేట్ తయారు చేయాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అలాగే శానిటేషన్ లో భాగంగా డి.ఈ. వెంకటేష్‌ను స్మశాన వాటిక లోపల పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ లాల్, వినోబా నగర్ కాలనీ వాసులు అధ్యక్షుడు మహేష్, మంత్రి ప్రవీణ్ కుమార్, నరసింగరావు, జయా ,వినోద్ కుమార్, కిరణ్ కుమార్, హనుమంతు, ఆంజనేయులు, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

బొల్లిగుట్ట సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు మృతి

పనులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో అర్ధరాత్రి ఘటన

ముందస్తు జాగ్రత్తలు పాటించ ని లారీ డ్రైవర్

దేవరకొండ ఆగస్టు 26 వార్త మిర్రర్ :దేవరకొండ మండలంలో ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన దేవరకొండ మండలంలో చోటు చేసుకుంది. దేవరకొండ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గిరిజా నగర్ తండాకు చెందిన ఇస్లావత్ నరేష్ (21), సభావత్ తండాకు చెందిన సభావత్ రాహుల్ (18) లు ఇద్దరూ డీజే ఆపరేటర్లుగా పని చేస్తున్నారు. ఆదివారం నాడు చెరుకుపల్లి గ్రామంలో డీజే పనులు ముగించుకొని ఆ డిజే నగర్ వాహనాన్ని రవీంద్ర నగర్ తాండలో డీజే యజమానికి అప్పగించి తిరుగు ప్రయాణం ద్విచక్ర వాహనంపై వారి స్వగృహాలకు వెళుతుండగా ఆదివారం నాడు అర్ధరాత్రి 11:15 గంటల సమయంలో కోదాడ-జడ్చర్ల ప్రధాన రహదారిపై ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు పాటించకుండా, పార్కింగ్ లైట్లు వేయకుండా బొల్లిగుట్ట తండా శివారులో ప్రధాన రహదారిపై ఆగి ఉన్న లారీ గల లారీని ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న నరేష్,రాహుల్ ఆగి ఉన్న లారీని బలంగా ఢీకొట్టారు. ఆగి ఉన్న లారీని బలంగా ఢీకొట్టడంతో ఇస్లావత్ నరేష్ ను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించారు. తీవ్రంగా గాయపడిన సభావత్ రాహుల్ ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులో వెల్ నెస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆయా తండాలలో వారి బంధువులతో అర్ధనాథాలతో కన్నీరు మున్నీర య్యారు. ఆగి ఉన్న లారీ డ్రైవర్ పై దేవరకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.

సమిష్టి కృషితో నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలి

మందమర్రి ఆగస్ట్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి ఉద్యోగులు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించి నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవడానికి సమిష్టిగా కృషి చేయాలని కార్పొరేట్ సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్ సూచించారు. ఏరియా పర్యటనలో భాగంగా సోమవారం ఆయన ఏరియాలోని కేకే ఓసీపిని ఏరియా జిఎం జి దేవేందర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఓసిపి వ్యూ పాయింట్ నుంచి గనిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అదేవిధంగా బదిలీపై వెళు న్న కేకే ఓసి ప్రాజెక్ట్ అధికారి రమేష్ ను ఓసిపి అధికారులు ఉద్యోగులు ప్రతినిధులు ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘు కుమార్, రామగుండం రీజియన్ సేఫ్టీ జిఎం కేహెచ్ఎన్ గుప్తా, ఈ అండ్ ఎం ఏరియా ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, కేకే ఓసిపి యాక్టింగ్ ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు, ఓసిపి ప్రాజెక్ట్ ఇంజనీర్ సూర్యనారాయణ రాజు, మేనేజర్ వీరయ్య, అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో జోన్ చైర్మన్ వనం భిక్షమయ్య జన్మదిన వేడుకలు

దేవరకొండ ఆగస్టు 26 వార్త మిర్రర్ :దేవరకొండ లయన్స్ క్లబ్ కు లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వనం భిక్షమయ్య సేవలుఅభినందనీయమని భవిష్యత్‌లో మరింతగా సేవలు విస్తృతం చేయాలని దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి అన్నారు. దేవరకొండ పట్టణంలో సోమవారం నాడు లయన్స్ క్లబ్ జాన్ చైర్మన్ వనం భిక్షమయ్య 67 వ జన్మదిన సందర్భంగా వారికి లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో వారికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారి పుట్టినరోజు సందర్భంగా దేవరకొండ బస్టాండ్ సెంటర్లో నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతం చేశారని వనం భిక్షమయ్య ఆధ్వర్యంలో నిరుపేదలకు చాలా రకాల సేవా కార్యక్రమాలు వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించారని ఆమె తెలిపారు. వారి లయన్స్ క్లబ్ కు మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని వారి సేవలు మరింత అవసరమని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వనం బిక్షమయ్య సతీమణి సహస్ర సెకండ్ వైస్ ప్రెసిడెంట్ వనం యాదమ్మ,సహస్ర మాజీ అధ్యక్షులు గాజుల ఉషారాణి,డిసి చెరుపల్లి జయలక్ష్మి,సిరందాసు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు..

ఓయూలో యాదవ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఆర్ట్స్ కళాశాల ముందు ఉట్టి కొట్టి వేడుకలు పాల్గొన్న విద్యార్థులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్ట్ 26... యాదవ సంఘాలు ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ముందు ఘనంగా నిర్వహించారు. విద్యార్థి నాయకుడు శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వికాస్ యాదవ్, మహేష్ యాదవ్, మధు, క్రాంతి కుమార్, అఖిల్ యాదవ్, లెనిన్ యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యాదవులు డాన్సులు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు యువత చిన్నారులు, చుట్టుపక్కల కాలనీ వారు హాజరై ఉట్టి కార్యక్రమాన్ని తిలకించారు.

శ్రీ మల్లికార్జున దేవస్థానంలో ఘనంగా శ్రీకృష్ణుడి జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 26 చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో శ్రీకృష్ణుడి జన్మదిన వేడుకను యాదవ కులస్తులు సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో శ్రీకృష్ణ జన్మదిన వేడుకల్లో భాగంగా యాదవ కులస్తులు ఉట్టికొట్టి పండుగ చేసుకున్నారు. ఈ సందర్భంగా యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం చౌటుప్పల్ మండలం గౌరవ అధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ..భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు, విలువలకు నిలువుటద్దం పండగలని తెలిపారు.హిందూ సంప్రదాయంలో కృష్ణుని ప్రత్యేకత వేరని అన్నారు. కృష్ణుడి జన్మదినం అంటే మన ఇంట్లో మనిషి పుట్టినరోజు అన్నంత ఘనంగా నిర్వహించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్, యాదవ సంఘం మండల ఉపాధ్యక్షులు ఎర్రసాని సతీష్ యాదవ్, దేవస్థానం ఉపాధ్యక్షులు గుణమోని లింగస్వామి, నల్ల పద్మయ్య, ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ, యాదవ కులస్తులు గుణమోని వీరయ్య, మెండె బుచ్చయ్య, నెల కంటి నరసింహ, ఆవుల శంకర్, మైలారం మల్లేష్, పొలమోని పర్వతాలు, ఎర్ర సాని విజయకుమార్, మార్గం వెంకటేష్, గుణమోని కృష్ణ, ఎర్ర సాని శేఖర్, అధిక సంఖ్యలో యాదవ కులస్తులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుంది విద్యుత్ ఏఈ రవీందర్ రెడ్డి

మిర్యాలగూడ, ఆగస్టు :-26 (వార్త మిర్రర్)అనవసరపు ఖర్చులు మానుకొని కొంతలో కొంతైనా పేదలకు వెచ్చించి అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని విద్యుత్ శాఖ త్రిపురారం ఏఈ రవీందర్ రెడ్డి తెలిపారు.సోమవారం పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వారు నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో పేదలకు అన్నదానం చేశారు. అన్నదానం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని మిగిలిన వారు కూడా అన్నదానం చేయాల్సిందిగా ఆయన కోరారు. మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం కోఆర్డినేటర్ లయన్ మాశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అల్పాహార వితరణ కార్యక్రమం నేటికి 660 రోజున దాతలుగా త్రిపురారం విద్యుత్ ఏఈ రవీందర్ రెడ్డి జన్మదినమ్, మాశెట్టి కళావతి వర్ధంతి సందర్భంగా పేదలకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ దివ్యాంగ, లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వనిత డైమండ్ సభ్యులు లయన్ లీడర్స్ కొల సైదులు, బిఎం.నాయుడు, మాశెట్టి అశోక్, సింగు రాంబాబు, శంకర్ నాయక్, ఐ టెక్నీషియన్ రమేష్, మాశెట్టి మౌనిక, ముత్తా మానస, శంకర్ రెడ్డి, సామ శ్రీనివాస, మధు గట్టు, వెంకటేశ్వర్లు వాలంటీర్ తారాసింగ్ పాల్గొన్నారు.

పంతంగి గ్రామంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్ట్ 26

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉట్టి కార్యక్రమం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ పాల్గొని తనంతరం మాట్లాడుతూ దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఈ భువి మీద అవతరించిన అవతార పురుషుడు శ్రీ కృష్ణ భగవానుడు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో చినుకని యువరాజు,డాక్టర్.చినుకని శివప్రసాద్ పంతంగి గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉత్తమ సేఫ్టీ డ్రైవర్ ఇన్స్పెక్టర్ అవార్డు అందుకున్న మడిగల రవికుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ 26..... తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఉత్తమ డ్రైవర్ ఇన్స్పెక్టర్ అవార్డులను తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ , తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండి సజ్జనార్ చేతుల మీదుగా నాగర్ కర్నూల్ ఆర్టీసీ డిపో డ్రైవర్ ఇన్స్పెక్టర్ మాడిగెల రవికుమార్ కు హైదరాబాదులో అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ లో ప్రతి సంవత్సరం ఏలాంటి ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లకు సూచనలు చేస్తూ, ప్రమాదాలను నివారించేందుకు ఇన్స్పెక్టర్లు డ్రైవర్లకు సూచనలు ఇస్తుంటారు. ఏలాంటి ప్రమాదం జరగకుండా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇన్స్పెక్టర్ల లకు ప్రగతి చక్ర అవార్డును నాగర్ కర్నూల్ డిపోకు చెందిన ఇన్స్పెక్టర్ రవికుమార్ తో పాటు మరో ఇద్దరికి ఈ అవార్డును అందజేస్తాము అని తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండి సజ్జనార్ తెలిపారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా

విశాఖపట్నం వార్త మిర్రర్ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామికప్రాంతం లో వివిధ ప్రాంతాల్లో యాదవ సంఘ సభ్యులతో జన్మాష్టమి వేడుకల్లో ,లి మల్కాపురం, శ్రీహరిపురం ప్రాంతాల్లో పాల్గొన్న శ్రీ గణబాబు తో వారితో పాటు జిల్లా టిఎన్టియుసి అధ్యక్షులు నక్క లక్ష్మణరావు, సర్వసిద్ధి శ్రీ లక్ష్మి ఈదుర కృష్ణారావు, ఊరుకోట హరి, రాంబాబు, మాలిబాబు, చంద్రశేఖర్, మాత శ్రీను, పోలిరెడ్డి, జోగీ, ఆర్ఆర్ రాజు, పోతావత్తుల శ్రీను, ఈశ్వరరావు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కోల్ కత్తా వైద్యురాలి హత్యోదంతంపై వెల్లువెత్తిన నిరసన

విశాఖపట్నం వార్త మిర్రర్ కోల్ కత్తా లోని జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం ఘటన పట్ల నిరసన వ్యక్తం చేస్తూ 95 వార్డు పరిధి పురుషోత్తపురంలోని హెచ్ బి కాలనీ కంఫర్ట్ హోమ్స్ నివాసితులు సంఘీభావంగా ఉద్యమించారు. మహిళ వైద్యులకు కల్పించవలసిన రక్షణ చర్యలపై దృష్టి పెట్టాలని... ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని నివాసితులు సంక్షేమ సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు వి రామకృష్ణ, ఎం సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ పార్క్ లో కొవ్వొత్తులతో నివాళు లర్పించి అనంతరం రహదారి గుండా ర్యాలీ సాగించారు. ఈ సి సభ్యులు ఎమ్మెస్ శ్రీనివాస్, ఎల్ సూర్య భాస్కర్ ప్రభృతులు వెంట రాగా అసంఖ్యాకంగా చిన్నారులు, మహిళలు, కాలనీ పెద్దలు పాల్గొని అత్యాచారాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్లకార్డులు, నినాదాలతో హెూరెత్తించారు.

గోపిక వేషధారణతో సందడి చేసిన చిన్నారి అన్వీక శ్రీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 26... శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని రాఘవేంద్ర నగర్ కాలనీలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.. చిన్నారి అన్విక శ్రీ గోపిక వేషధారణ తో సందడి చేశారు. చేతిలో వెన్న బదులు డార్క్ ఫాంటసీ చాక్లెట్ తింటూ ఫోజులిచ్చారు.. గోపిక రూపంలో తలకు కిరీటం నడుముకు వడ్డానం చున్ని వేసుకొని స్టెప్పులు వేస్తూ అలరించింది.

చింతలూరు గ్రామంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 26 జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని చింతలూరు గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.యాభైఒక రకాల నైవేద్యాలను భక్తులు సమర్పించారు. గ్రామ పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ ప్రత్యేక పూజలు చేసి ఉట్టికొట్టె కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ అవతారంలో పరమాత్మ సర్వ మానవాళి శ్రేయస్సు కోసం భగవద్గీతను బోధించాడని తెలిపారు. భారతదేశంలో మాత్రమే సర్వమత సమ్మేళనం, సామరస్యత కనిపిస్తుందని అన్నారు. దుష్టశిక్షణ శిష్ట రక్షణ కు పరమాత్ముడు శ్రీకృష్ణుడిగా అవతరించాడని అన్నారు. పిల్లలు శ్రీకృష్ణ, గోపికల వేషధారణ దాల్చి కోలాటం చేస్తు నృత్యాలు చేసారు. వేషధారణ చేసిన పిల్లలకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతలూరు గ్రామస్తులు, యువకులు, నాయకులు, ఆలయకమిటి మాజీ చైర్మన్ లు, సభ్యులు, పురప్రముఖులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ శ్రీ కృష్ణ మందిరంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాఖపట్నం వార్త మిర్రర్ శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలో భాగంగా ఈనెల 16వ తేదీన ప్రారంభం అయినా వేడుకలు ఈనెల 27వ తేదీన ముగియనున్నవి. అందులో భాగంగా జన్మాష్టమి సందర్భంగా ఈ రోజు ఉదయం నాలుగు గంటలకు భగవంతునికి అభిషేకం తో ప్రారంభమైంది. భగవంతుని దర్శనం కోసం పెద్ద ఎత్తున భక్తులు లైన్ కట్టారు,దర్శనం అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు,చైతన్య బ్రదర్స్ మరియు శిష్యబృందం లలిత సంగీతం ఆలపించి భక్తులను అలరిచారు ,భక్తులనుద్దేశించి త్రిదండి స్వామి భక్తి సౌదా కేషేవ గోస్వామి మహారాజ్ ప్రసంగించి ఎల్లపుడు భగవంతుని సేవలో ఎవరు ఉంటారో వారికీ జన్మ జన్మ లకు భగవంతుడు తోడు ఉంటాడని తెలిపారు. సాయంత్రం 10గంటలకు బాలాగోపాలునికి పంచామృతాలు, దేశ నలుమూలల నుంచి సేకరిచి జీవనదీ జలాలు, వివిధ రకాల పుష్పలతో అభిషేకం లో భక్తులు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని ప్రద్యున్మాదాస్ తెలిపారు.

జాగ్రత్తరాబితల్లీ తిరుమల శంకర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి క్షణ క్షణం పోరాటమే,, ఈ జీవితం.. నేర్చుకో,, బ్రతికేందుకు,చదువొక్కటేనా.. కర్రసాము కత్తి సామూ,ఆత్మరక్షణ కోసం, అన్నీ నేర్చుకో..దారిలో.. పూలను చూస్తూ,, పులకరించకు..మబ్బులను చూస్తూ తేలిపోకు, పక్షులను చూస్తూ ఎగరబోకు..నేలన ముళ్ళు ఉంటాయ్..కస్సుమని గుచ్చుకుంటాయి..దారంతా పొదల మాటున,విషనాగులు దాగుంటాయ్,,కాటేయ చూస్తుంటాయ్. .కర మృగాలుంటాయ్,,దాడి చేయ కాచుకుంటాయ్.. మరి ముఖ్యంగా, మనుషులుంటారు..గుండె నిండా విషమేదో నిండి ఉంది..ఈర్ష్య అసూయా అక్కసు లేవో, ముసిరి ఉన్నాయ్.. మనిషంటే ప్రేమ స్నేహమనే,ఎరుక మరిచారు..జాగ్రత్త బుజ్జమ్మా..మరో ముఖ్యమైన సంగతి..నీ చుట్టూ మృగాళ్లు, మగాళ్ళు ఉన్నారు.. మనసును ముక్కలు చేస్తూ,, మనిషిని ఛిద్రం చేస్తూ, మనసుని, మనిషిని,, నిర్దాక్షిణ్యంగా, చంపేస్తారు...శవానికిక్కడ ఏ మర్యాదా లేదు..దానికి కులం ఉంది, పరపతి ఉంది..అందం అర్హతా ఉన్నాయ్..పంట బోదెల్లో, చెరుకు తోటల్లో,మామిడి తోపుల్లో,

వేలాడే శవాలపై,సాటి మనిషి స్పందన కరువే...ఏదేమైనా కాని నువ్,,ఆడపిల్లవి కదా,,జాగ్రత్త రా చిన్నీ...అవసరమైతే,,చంపేయ్ రా..నిన్ను నువ్వు కాపాడుకో%్ఠా.

దేవక్కపల్లి గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఆగష్టు 26

హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండగలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఒకటి అలాంటి కృష్ణాష్టమి సోమవారం బెజ్జంకి మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు , దేవక్కపల్లి గ్రామంలోని జంగడి కమలాకర్ రెడ్డి ఆయన మనవరాళ్లు కు శ్రీకృష్ణ రాధ గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా జంగడి కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ సంప్రదాయాలను పండగల ఆవశ్యకతను విశిష్టలను తెలియజేయాలని ఉద్దేశంతో భక్తిశ్రద్ధలతో తన మనవరాళ్లకు శ్రీకృష్ణ రాధాకృష్ణ వేషధారాలను వేశామని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించామని తెలిపారు.

రైల్వే ప్రయాణికులకు అలర్ట్.. 50కిపైగా రైళ్లు రద్దు.. ఏయే రూట్లలో అంటే.

చాలా మంది రైలు ప్రయాణాన్ని ఇష్టపడుతుంటారు. ముందస్తుగా రైల్వే టికెట్లను బుకింగ్ చేసుకున్న వారికి అప్పుడప్పుడు రైళ్లు రద్దు కావడం వల్ల ఇబ్బందులు పడుతుంటారు. అయితే కొన్ని కారణాల వల్ల రైల్వే శాఖ ఆయా రూట్లలో రైళ్లను రద్దు చేస్తుంటుంది. రైలు కనెక్టివిటీని పెంచడానికి పశ్చిమ మధ్య రైల్వేలో నాన్-ఇంటర్‌లాకింగ్ పనులు జరుగుతున్నాయి. దీంతో పలు రైళ్లను రద్దు చేయాల్సి వచ్చింది. రైల్వేశాఖ..చాలా మంది రైలు ప్రయాణాన్ని ఇష్టపడుతుంటారు. ముందస్తుగా రైల్వే టికెట్లను బుకింగ్ చేసుకున్న వారికి అప్పుడప్పుడు రైళ్లు రద్దు కావడం వల్ల ఇబ్బందులు పడుతుంటారు. అయితే కొన్ని కారణాల వల్ల రైల్వే శాఖ ఆయా రూట్లలో రైళ్లను రద్దు చేస్తుంటుంది.

మహా శివునికి వైభవంగా అన్నపూజ.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగష్టు 26.

జగిత్యాల జిల్లా కోరుట్ల పాతబజార్ లోని శ్రీనగరేశ్వరేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా సోమవారం రోజు ఉదయం అర్చన, రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి చౌదరి దివాకర్ శర్మ వైదిక నిర్వహణలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం శివునికి అన్నపూజ, హవనకార్యక్రమాన్ని నిర్వహించి, భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో అలయ అధ్యక్షులు కొత్త సురేష్, నూనె నవీన్, ర్యాగెల్లి రమణయ్య, కొత్త వాసు, కొత్త రాజేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

కోహెడ ఎస్సై పుల్ల అభిలాష్

వార్త మిర్రర్,సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఆగష్టు 26

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో మండల ప్రజలకు, యువకులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, యువత దూరంగా ఉండాలని కోహెడ ఎస్సై అభిలాష్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువకులు,ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అలాగే సెల్ ఫోన్లో ఎలాంటి లింక్స్ వచ్చిన ఓపెన్ చేయరాదని, మీకు గిఫ్ట్ లు,లక్కీడ్రా గెలుచుకున్నారని ఎవరైనా వ్యక్తులు ఫోన్ చేసినచో సైబర్ నేరాల బారిన పడే అవకాశం ఉందని, అపరిచిత వ్యక్తులు వీడియో కాల్ చేస్తే వీడియో కాల్ ఎత్తరాదని సూచించారు.ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930కి టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ, వాహనదారులు త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ చేయరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని,కార్లు ఇతర వాహనాలు సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యపానం సేవించి వాహనాలు నడపవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లక్ష రూపాయల్లో లక్షణమైన టూవీలర్స్..సామాన్యుల బెస్ట్ చాయిస్ ఇదే

ద్విచక్ర వాహనం అనేది నేడు ప్రతి ఒక్కరికీ కనీసం అవసరంగా మారింది. చదువు, వ్యాపారం, ఉద్యోగ అవసరాల కోసం అందరూ వీటిని కొనుగోలు చేస్తున్నారు. గతంలో బస్సులు,ఇతర రవాణా సాధనాల్లో ప్రయాణాలు చేసేవారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో సొంత వాహనాలను వినియోగిస్తున్నారు. పెరిగిన జనాభా కారణంగా నగరాలు బాగా విస్తరించాయి.ద్విచక్ర వాహనం అనేది నేడు ప్రతి ఒక్కరికీ కనీసం అవసరంగా మారింది. చదువు, వ్యాపారం, ఉద్యోగ అవసరాల కోసం అందరూ వీటిని కొనుగోలు చేస్తున్నారు. గతంలో బస్సులు,ఇతర రవాణా సాధనాల్లో ప్రయాణాలు చేసేవారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో సొంత వాహనాలను వినియోగిస్తున్నారు. పెరిగిన జనాభా కారణంగా నగరాలు బాగా విస్తరించాయి. శివారు ప్రాంతాలలో ఆవాసాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో సొంత వాహనాల అవసరం కూడా ఎక్కువైంది. దేశంలో సామాన్య, మధ్యతరగతి ప్రజలే ఎక్కువ. వీరి ఆదాయాలు కూడా అంతంతమాత్రంగానే ఉంటాయి. ఈ నేపథ్యంలో తమకు అనుకూలమైన ధరలో ఉంటే వాహనాన్ని కొనుగోలు చేయడానికి ప్రాధాన్యం ఇస్తారు. దాదాపు రూ,లక్ష లోపు వాహనాలను కొనడానికి ఆసక్తి చూపుతారు. దానికి అనుగుణంగా వివిధ కంపెనీలు ఆ ధరలో తమ వాహనాలను విడుదల చేస్తున్నాయి. సామాన్యులకు అందుబాటు ధరలో ఉన్న ప్రముఖ కంపెనీ బెస్ట్ ద్విచక్ర వాహనాలను తెలుసుకుందాం.టీవీఎస్ జూపిటర్ 110ప్రముఖ కంపెనీ టీవీఎస్ నుంచి విడుదలైన జుపీటర్ 110 ద్విచక్ర వాహనం ఆకట్టుకుంటోంది. దీనితో ఆ కంపెనీ తన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను నవీకరించింది. ఈ వాహనం బేస్ మోడల్ రూ.73,700కు అందుబాటులో ఉంది. టాప్-స్పెక్ ట్రిమ్ కోసం 87,250 వెచ్చించాలి. ఇవి రెండు ఢిల్లీలోని ఎక్స్ షోరూమ్ ధరలు.హెూండా యాక్టివా 6జీటీవీఎస్ జుపీటర్ 110 స్కూటర్ తర్వాత రెండో ప్రత్యామ్నాయంగా హెూండా యాక్టివా 6జీని చెప్పవచ్చు. దీని టాప్-స్పెక్ హెచ్ స్మార్ట్ వేరియంట్ 82,684 (ఎక్స్ షోరూమ్, ఢిల్లీ)కు అందుబాటులో ఉంది. దీనిలో 109 సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్ 7.73 బీహెచ్ పీ, 8.90 ఎన్ఎమ్ ను ఉత్పత్తి చేస్తుంది. అదనంగా ఎల్ఈడీ హెడ్‌లైట్, సైలెంట్ స్టార్టర్, సీటును తెరవడానికి డ్యూయల్ ఫంక్షన్ స్విచ్, పెట్రోల్ క్యాప్, కీలెస్ ఆపరేషన్ తదితర ఫీచర్లు ఉన్నాయి. పాలు, పాల హీరో స్ప్లెండర్ ప్లస్‌హీరో కంపెనీ నుంచి విడుదలైన స్ప్లెండర్ ప్లస్ ద్విచక్ర వాహనానికి ఉన్న ఆదరణ అందరికీ తెలిసిందే. ద్విచక్ర వాహనాల మార్కెట్లో అత్యధికంగా అమ్ముడవుతున్న బండి అని చెప్పవచ్చు. స్ప్లెండర్ ప్లస్ 97.2%ఎఇ% ఎయిర్-కూల్డ్ ఇంజిన్ తో వస్తోంది. 8,000 ఆర్ పీఎం వద్ద 7.91 బీహెచ్పీ, 6,000 ఆర్పీఎం వద్ద 8.05 ఎన్ఎమ్ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. ఇంజిన్ కు నాలుగు స్పీడ్ గేర్ బాక్స్‌తో అనుసంధానం చేశారు. ఈ బండి రూ. 78,286 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ)కు అందుబాటులో ఉంది.హెూండా షైన్‌సామాన్యులకు అందుబాటులో ఉన్న మరో మోటారు సైకిల్ హెూండా షైన్. దీనిలోని 123%సింగిల్-సిలిండర్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దీని నుంచి 10.59 బీహెచ్ పీ, 11 ఎన్ ఎమ్ ఉత్తత్తి చేస్తుంది. టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్క్, డ్యూయల్ రియర్ స్ప్రింగ్‌ల కారణంగా ప్రయాణం చాలా సులువుగా ఉంటుంది. బ్రేకింగ్ హార్డ్‌వేర్ ఫ్రంట్, రియర్ డ్రమ్, రియర్ డ్రమ్ బ్రేక్ సెటప్‌తో ఆకట్టుకుంటుంది. హెూండా షైన్ డిస్క్ వాహనం రూ.84,250కు లభిస్తుంది

రెండు రోజుల ముందుగానే భోజనం ఆర్డర్.. జొమాటాలో అందుబాటులోకి నయా ఫీచర్

ఆర్డర్ చేయడానే భోజనాన్ని ఇంటికి తీసుకువచ్చి అందించే జొమాటో గురించి తెలియని వారెవ్వరూ ఉండవు. దేశవ్యాప్తంగా అనేక నగరాలు, చిన్న పట్టణాలు, మేజర్ పంచాయతీలలో కూడా ఈ సంస్థ సేవలు అందుబాటులోకి వచ్చాయి. మనకు కావాల్సిన భోజనాన్ని ఆర్డర్ చేయడానే ఈ సంస్థకు సంబంధించిన డెలివరీ సిబ్బంది తమకు ఇంటికి తీసుకువచ్చి, సమయానికి భోజనం అందజేస్తారు.ఆర్డర్ చేయడానే భోజనాన్ని ఇంటికి తీసుకువచ్చి అందించే జొమాటో గురించి తెలియని వారెవ్వరూ ఉండవు. దేశవ్యాప్తంగా అనేక నగరాలు, చిన్న పట్టణాలు, మేజర్ పంచాయతీలలో కూడా ఈ సంస్థ సేవలు అందుబాటులోకి వచ్చాయి.